# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 12


బుధవారం, 18 డిసెంబర్, 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD



## మార్చి 5 నుంచి ఇంటర్ పరీక్షలు

### బెయిల్ పిటిషన్‌పై ముగిసిన వాదనలు.. తీర్పును రిజర్వ్ చేసిన ఏసీబీ కోర్టు

సిటీ కోర్టులు: లగచర్లలో అధికారులపై దాడి కేసులో రైతులు, మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి బెయిల్ పిటిషన్‌పై నాంపల్లిలోని ఏసీబీ కోర్టులో ఇరుపక్షాల వాదనలు మంగళవారం ముగిశాయి. సోమవారం రైతుల తరపున సురేందర్‌రావు, జక్కుల లక్ష్మణ్, జి.కిరణ్‌లు వాదనలు వినిపించగా, మంగళవారం పబ్లిక్ ప్రాసిక్యూటర్ కౌంటర్ దాఖలు చేసి వాదనలు వినిపించారు. ఇరుపక్షాల వాదనలు విన్న జడ్జి అఫ్రోజ్ అక్తర్ తీర్పును రిజర్వ్ చేస్తూ బుధవారానికి వాయిదా వేశారు.



# సంధ్యకు షోకాజ్



- తొక్కిసలాట ఘటనపై సీరియస్
- థియేటర్ లైసెన్స్ ఎందుకు రద్దు చేయకూడదు?
- పది రోజుల్లో జవాబివ్వాలని ఆదేశించిన సీపీ సీవీ ఆనంద్
- ఆస్పత్రిలో బాలుడు శ్రీతేజ్‌కు పరామర్శ
- బాలుడి ఆరోగ్యం ఇంకా విషమంగానే: ఆస్పత్రి హెల్త్ బులెటిన్

**హైదరాబాద్ సిటీబ్యూరో, డిసెంబర్ 17/ముషీరాబాద్:** ఆర్టీసీ క్రాస్‌రోడ్ లోని సంధ్య థియేటర్‌లో ఈ నెల 4న పుష్ప–2 సినిమా ప్రీమియర్ షో సందర్భంగా జరిగిన తొక్కిసలాటపై హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ఆ థియేటర్‌కు షోకాజ్ నోటీసులు జారీచేశారు. థియేటర్ యాజమాన్యం నిర్లక్ష్యం వల్ల జరిగిన ఘటనపై థియేటర్ లైసెన్స్ ఎందుకు రద్దు చేయకూడదో తెలుపాలంటూ నోటీసులు ఇచ్చారు. దీనిపై పది రోజుల్లో వివరణ ఇవ్వాలని పేర్కొన్నారు. ఆ తొక్కిసలాటలో గాయపడి.. ప్రస్తుతం కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలుడు శ్రీతేజ్‌ను మంగళవారం సీవీ ఆనంద్ పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. బాలుడికి చికిత్స కొనసాగుతున్నదని.. ప్రస్తుతం వెంటిలేటర్ సాయంతో చికిత్స అందిస్తున్నారని చెప్పారు. తొక్కిసలాట ఘటనలో శ్రీతేజ్‌కు ఆక్సిజన్ అందక బ్రెయిన్‌డెడ్ – మిగతా 2వ పేజీలో





## మూడు బిల్లులకు అసెంబ్లీ ఆమోదం

### స్పోర్ట్స్ వర్సిటీ, యూనివర్సిటీ చట్ట సవరణ, జీఎస్టీ చట్ట సవరణల బిల్లులు

**హైదరాబాద్, డిసెంబర్ 17:** తెలంగాణ శాసనసభ మూడో రోజూ నిరసనలకు, గందరగోళానికి వేదికగా నిలిచింది. మంగళవారం బీఆర్ఎస్, బీజేపీ సభ్యుల నిరసనల మధ్య మూడు కీలక బిల్లులు.. యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్, స్పోర్ట్స్ యూనివర్సిటీ బిల్లు, తెలంగాణ యూనివర్సిటీ అమెండ్‌మెంట్ బిల్లు, తెలంగాణ జీఎస్టీ అమెండ్‌మెంట్ బిల్లులకు శాసన సభ ఆమోదం తెలిపింది. వికారాబాద్ జిల్లా లగచర్ల ఘటనపై అసెంబ్లీలో చర్చించాలని బీఆర్ఎస్, బీజేపీ సభ్యులు పట్టుబట్టారు. దీనితో ఎలాంటి చర్చ జరుగకుండానే బిల్లును ఆమోదించారు. స్పోర్ట్స్ యూనివర్సిటీ బిల్లును మంత్రి కొండా సురేఖ, తెలంగాణ యూనివర్సిటీ అమెండ్‌మెంట్ బిల్లును మంత్రి దామోదర రాజనర్సింహ, జీఎస్టీ అమెండ్‌మెంట్ బిల్లును మంత్రి జూపల్లి సభలో ప్రవేశపెట్టారు.




## ఏసీబీకి సీఎస్ లేఖ

- అసెంబ్లీ సమావేశాలు ముగిసేలోపు.. ఈ- కార్ రేస్ వ్యవహారంలో కేటీఆర్‌పై ఎఫ్ఐఆర్!
- ముందుగా నోటీసులు..ఆ తర్వాత విచారణ
- విద్యుత్ కొనుగోలు, ప్లాంట్ల నిర్మాణంపై శాసనసభలో చర్చించాలని ప్రభుత్వ నిర్ణయం

**హైదరాబాద్, డిసెంబర్ 17:** గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన ఫార్ములా ఈ–కార్ రేస్ వ్యవహారంపై దర్యాప్తునకు రంగం సిద్ధం అవుతోంది. ఈ–కార్ రేస్ కాంట్రాక్టుల్లో అక్రమాలు జరిగాయంటూ వచ్చిన ఆరోపణలపై దర్యాప్తు జరపాలని అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ)కు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మంగళవారం లేఖ రాశారు.ఫార్ములా ఈ–కార్ రేస్‌కు అనుమతి ఇచ్చిన మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావుపై దర్యాప్తునకు గవర్నర్ ఇచ్చిన అనుమతి లేఖను సీఎస్ ఏసీబీకి పంపించారు. దీనితో త్వరలో ఫార్ములా ఈ–కార్ రేస్ వ్యవహారంపై ఏసీబీ దర్యాప్తు ప్రారంభం కానుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్ణయాల విషయంలో రేవంత్‌రెడ్డి సర్కార్ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. మాజీ సీఎం కేసీఆర్, ఆయన తనయుడు, కేటీఆర్‌కు చెక్ పెట్టేందుకు పకడ్బందీగా ముందుకు – మిగతా 2వ పేజీలో

# జేపీసీకి జమిలి బిల్లు

### లోక్‌సభలో ప్రవేశపెట్టిన కేంద్ర మంత్రి అర్జున్ మేఘ్‌వాల్

### బిల్లును జేపీసీకి పంపేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్న అమిత్ షా

**న్యూఢిల్లీ, డిసెంబర్ 17:** కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం ఎట్టకేలకు తన మాట నెగ్గించుకుంది. ఎన్నికల్లో సమూల మార్పులకు ఉద్దేశించిన 'వన్ నేషన్ ఎలక్షన్'కు సంబంధించిన బిల్లును మంగళవారం పార్లమెంటులో ప్రవేశపెట్టింది. జమిలి బిల్లుకు ఉద్దేశించిన 129వ రాజ్యాంగ సవరణ బిల్లు సహా కేంద్ర పాలిత ప్రాంతాలకు సంబంధించిన మరో బిల్లును కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్ లోక్‌సభ ముందుకు తీసుకొచ్చారు. దీంతో ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ సహా ఇతర విపక్ష పార్టీలు ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకించాయి. సుమారు 90 నిమిషాల చర్చ తర్వాత జమిలి బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టాలా? వద్దా? అనే అంశంపై స్పీకర్ ఓం బిర్లా సభలో ఓటింగ్ నిర్వహించారు. ఈ ఓటింగ్‌లో బిల్లుకు అనుకూలంగా 269 మంది సభ్యులు ఓటు వేయగా 198 మంది వ్యతిరేకించారు. ఈ ఓటింగ్‌లో 2/3 మెజార్టీ (307 ఓట్లు) పొందడంలో ప్రభుత్వం విఫలం కావడంతో బిల్లును – మిగతా 2వ పేజీలో



అనుకూలం 269 ఓట్లు

వ్యతిరేకం 198

# అప్పుల కుప్ప!



## 1.27 లక్షల కోట్లు తొలి ఏడాదే అప్పు

### కాంగ్రెస్ ఐదేళ్ల పాలనలో ఆరు లక్షల కోట్లు దాటుతుంది

### పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కేవలం 4.17 లక్షల కోట్ల అప్పే

### అసెంబ్లీలో మాజీమంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు

**హైదరాబాద్, డిసెంబర్ 17:** అప్పుల విషయంలో డిప్యూటీ సీఎం భట్టి చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అభ్యంతరం వ్యక్తంచేశారు. తెలంగాణ అప్పుల విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై కాంగ్రెస్ సర్కార్ తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే రూ.1,27,208 కోట్లు అప్పు తీసుకుందని ఆరోపించారు. ఈ సర్కారు ఎఫ్ఆర్‌బీఎం కింద చేసిన అప్పు రూ.51,277 కోట్లేనని వివిధ కార్పొరేషన్ల కింద తీసుకున్న అప్పులన్నీ కలిపితే రూ.1,27,208 కోట్లు అవుతుందని అన్నారు. అంటే ఐదేండ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసే అప్పులు రూ.6,36,400 కోట్లు ఉండబోతోందని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో పదేళ్లలో తాము చేసిన మొత్తం అప్పు రూ.4,17,496 కోట్లు మాత్రమేనని స్పష్టంచేశారు. దీనిపై శాసన సభలో ప్రత్యేక చర్చ పెట్టాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ అప్పు శ్వేత పత్రంలో రూ. 6,71,757 కోట్లు అన్నారని, బహిరంగ సభల్లో సీఎం రూ.7 లక్షల కోట్లు అంటున్నారని గుర్తుచేశారు. నోటికొచ్చినట్టు అబద్ధాలను ప్రచారం చేస్తున్నారని – మిగతా 2వ పేజీలో

## 66 వేల కోట్లు మీ అప్పులకు కట్టే వడ్డీలే

### ఏడాదిలో లక్ష కోట్ల అప్పులు చేయలేదు

### నాడు గ్యారెంటీ లేకుండానే మిల్లర్లకు ధాన్యం అప్పగింత

### 40 వేల కోట్ల బిల్లులు పెండింగ్: డిప్యూటీ సీఎం

**హైదరాబాద్, డిసెంబర్ 17:** శాసనసభలో అధికార, ప్రతిపక్షాల నడుమ మంగళవారం వాడివేడి చర్చ జరిగింది. ప్రశ్నోత్తరాల సమయంలో రాష్ట్ర అప్పులపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు మధ్య మాటల యుద్ధం సాగింది. సభలో ఎఫ్ఆర్‌బీఎం నిధుల వివరాలను వెల్లడిస్తూ.. భట్టి గత బీఆర్ఎస్ ప్రభుత్వ తీరును దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం తొలి ఏడాదిలో లక్ష కోట్లు అప్పు చేసిందనడం కరెక్టు కాదని.. తాము రూ.52 వేల కోట్లు మాత్రమే రుణం తీసుకున్నామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు చెల్లించేందుకే తాము అప్పులు చేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తంచేశారు. వాళ్లు చేసిన అప్పులకు మిత్తీల కిందే రూ.66 వేల కోట్లను కట్టామని స్పష్టంచేశారు. గత ప్రభుత్వం కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన బిల్లులే రూ.40 వేల కోట్ల బకాయిలు పెట్టిపోయిందని, తాము ఇప్పటివరకు రూ. 14 వేల కోట్లను క్లియర్ చేశామని వెల్లడించారు. సివిల్ సప్లై బకాయిలు కూడా రూ.14 వేల కోట్లున్నాయని చెప్పారురు. గత ప్రభుత్వం గురుకులాల బిల్లులను సైతం పెండింగ్‌లోనే పెట్టిందని, ఫలితంగా విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించే పరిస్థితే లేకుండా పోయిందని అన్నారు. బీఆర్ఎస్ నేతలు – మిగతా 2వ పేజీలో



## దద్దరిల్లిన అసెంబ్లీ

### చేతికి సంకెళ్లతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల నిరసన

**హైదరాబాద్:** తెలంగాణ అసెంబ్లీ ప్రాంగణంలో బీఆర్ఎస్ నిరసన చేపట్టారు. నల్ల దుస్తులు, బేడీలతో అసెంబ్లీకి వచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు.. రైతులకు బేడీలా సిగ్గు సిగ్గు అంటూ నినాదాలు చేశారు. లగచర్ల రైతులకు మద్దతుగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసనకు దిగారు. 'లగచర్ల'ఘటనపై నిన్న (సోమవారం) కూడా శాసనసభ అట్టుడికింది. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ సభ్యుల నిరసనలు, నినాదాలతో హోరెత్తింది. 'రాష్ట్రంలో పర్యాటక విధానం'అంశంపై మంత్రి జూపల్లి కృష్ణారావు లఘుచర్చను ప్రారంభించగానే బీఆర్ఎస్ సభ్యులంతా లేచి.. 'లగచర్ల'రైతుల నిర్బంధం, అరెస్టులపై చర్చించాలని పట్టుబట్టారు. స్పీకర్ అంగీకరించకపోవడంతో ప్లకార్డులను – మిగతా 2వ పేజీలో




## స్కాములు, ఫార్ములాలపై అసెంబ్లీలో చర్చ పెట్టండి

- సీఎం పేరు మర్చిపోవడమే అల్లు అర్జున్ చేసిన తప్పా?
- కొడంగల్ నుంచే రేవంత్‌రెడ్డి పతనం మొదలు
- కొడంగల్ కార్యకర్తలను కాపాడుకునే బాధ్యత పార్టీదే
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారక రామారావు

**హైదరాబాద్, డిసెంబర్ 17:** ఎవరిని అరెస్టు చేయాలో చర్చించేందుకు రాష్ట్ర మంత్రివర్గం సమావేశం కావడం సిగ్గుచేటని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారక రామారావు మండిపడ్డారు. సీఎం పేరు మర్చిపోవడమే సినీ నటుడు అల్లు అర్జున్ చేసిన తప్పా అని ప్రశ్నించారు. స్కాములు, ఫార్ములాలపై అసెంబ్లీలో – 2వ పేజీలో

## నిరసనలోనూ దొరతనమేనా?

- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు బేడీలు వేసి.. కేటీఆర్, హరీశ్‌రావు ఎందుకు వేసుకోలేదు
- బీఆర్ఎస్ తీరుపై మంత్రి సీతక్క ఫైర్



**హైదరాబాద్, డిసెంబర్ 17:** బీఆర్ఎస్ నేతలపై మంత్రి సీతక్క ఫైర్ అయ్యారు. కేటీఆర్, హరీష్‌రావుల దొరతనం మరోసారి బయటపడిందని మండిపడ్డారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చేపట్టిన నిరసనల్లోనూ – 2వ పేజీలో

# సంధ్యకు షోకాజ్

(మొదటి పేజీ తరువాయి)

అయిందని తెలిపారు. పూర్తిగా కోలుకునేందుకు సమ యం పడుతుందని వైద్యులు చెబుతున్నారని సీపీ తెలిపారు. ప్రభుత్వపరంగా బాధిత కుటుంబానికి అండగా ఉంటామని చెప్పారు. కాగా, ఈ కేసులో మంగళవారం మరొకరిని అరెస్ట్ చేశామని చిక్కడపల్లి పోలీసులు తెలిపారు. ఈ కేసులో ఇప్పటివరకు మొత్తం 10 మందిని అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు. సీపీ వెంట వైద్యారోగ్యశాఖ కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా, సెంట్రల్ జోన్ డీసీపీ ఆకాంక్ష్ యాదవ్ తదితరులు ఉన్నారు. ఇదిలా ఉండగా శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితిపై కిమ్స్ వైద్యులు సాయంత్రం హెల్త్ బులెటిన్ విడుదల చేశారు. బాలుడి ఆరోగ్యం ఇంకా విషమంగానే ఉందని, ప్రస్తుతం వెంటిలేటర్‌పై చికిత్స అందిస్తున్నట్లు పేర్కొన్నారు. రోజురోజుకి జ్వరం పెరుగుతోందని చెప్పారు. మెదడుకు ఆక్సిజన్ సరిగా అందడం లేదని, బాలుడిని వైద్యులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం ట్యూబ్ ద్వారా ఆహారం అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

**ముందే హెచ్చరించిన పోలీసులు**

థియేటర్‌కు ఇరువైపులా రెస్టారెంట్‌లు ఉన్నాయని, నటులు వస్తే భద్రత కల్పించలేమని చిక్కడపల్లి పోలీసులు ముందుగానే హెచ్చరించినట్టు ఓ నివేదిక సామాజిక మాధ్యమాల్లో ఇప్పటికే వైరల్ అయింది. సంధ్య 70ఎంఎం, 35 ఎంఎం రెండు థియేటర్లు ఒకేచోట ఉండగా, వీటిలో దాదాపు 2,520 సీటింగ్ కెపాసిటీ ఉంది. రెండు థియేటర్లలోకి వెళ్లేందుకు ఒకటే ఎంట్రీ, ఎగ్జిట్ మార్గం ఉంది. ఎక్కువ మంది ప్రేక్షకులు థియేటర్‌కు వచ్చేవిధంగా ప్రోత్సహిస్తున్న యాజమాన్యం.. రద్దీని నియంత్రించేందుకు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోలేదని పోలీసుల దర్యాప్తులో తేలింది. అల్లు అర్జున్ సంధ్య థియేటర్‌కు వచ్చిన సమయంలో జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మృతి చెందడం, ఆమె కుమారుడు శ్రీతేజ్ తీవ్రంగా గాయపడిన ఘటనను పోలీసులు సీరియస్‌గా పరిగణించారు. ఈ కేసులో ఇప్పటికే అల్లు అర్జున్ అరెస్ట్ చేసిన పోలీసులు.. తాజాగా సంధ్య థియేటర్ లైసెన్స్ ఎందుకు రద్దు చేయకూడదో వివరణ ఇవ్వాలని షోకాజ్ నోటీసు ఇచ్చారు.

# నిరసనలోనూ దొరతనమేనా?

(మొదటి పేజీ తరువాయి)

సమానత్వం లేదని, దురంకారాన్ని ప్రదర్శించారని మంత్రి సీతక్క దుయ్యబట్టారు. మంగళవారం అసెంబ్లీ లాబీల్లో మంత్రి సీతక్క మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు బేడీలు వేశారని, కానీ మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావులు బేడీలు ఎందుకు వేసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రైతులకు పదిసార్లు బేడీలు వేసింది మర్చిపోయారా..? అని మంత్రి సీతక్క నిలదీశారు. ఇప్పుడు రైతులకు బేడీలు వేయడంపై బీఆర్ఎవ నేతలకు మాట్లాడే అర్హత లేదన్నారు. రైతులకు బేడీలు వేసిన అధికారులపై కనీసం చర్యలు తీసుకోలేదని, కానీ లఘచర్ల ఘటనకు సంబంధించిన అంశంపై రైతుకు బేడీలు వేసిన అంశంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తక్షణమే స్పందించారని, అధికారులపై చర్యలు కూడా తీసుకున్నారని చెప్పారు. గతంలో సభలో సభ్యులు వెల్‌లోకి వస్తే సభ నుంచి సస్పెండ్ చేసే వారని, కానీ ఇప్పుడు వాళ్లు పెట్టిన నిబంధనలనే వాళ్లే కాలరాస్తున్నారని విమర్శించారు.

# ఏసీబీకి సీఎస్ లేఖ

(మొదటి పేజీ తరువాయి)

వెళ్తోంది. బీఆర్ఎస్ హయాంలో జరిగిన విద్యుత్ ఒప్పం దాలు, విద్యుత్ ప్లాంట్ల నిర్మాణం లో తప్పిదాలపై జస్టిస్ మదన్ భీంరావు లోకూర్ కమిషన్ సమర్పించిన నివేదికతో పాటు ఫార్ములా ఈ-కార్ రేసు అంశంలో గవర్నర్ ఇచ్చిన అనుమతిని ఏసీబీకి పంపా లని ప్రభుత్వం సోమవారం నిర్ణయించింది. ఇదే అంశంపై మంత్రివర్గ సమా వేశంలో ప్రధాన అంశంగా చర్చించారు. ఈ-కార్ రేస్ అంశానికి సంబంధించి కేటీఆర్‌పై దర్యాప్తు నకు గవర్నర్ ఆమోదించిన ఫైల్‌ను ఏసీబీకి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ద్వారా పంపించాలని క్యాబినెట్ సమావే శంలో నిర్ణయించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మంగళ వారం గవర్నర్ ఆమోదించిన ఫైల్‌ను సీఎస్ ఏసీబీకి పం పారు. ఈ అసెంబ్లీ సమావేశాల లోపే కేటీఆర్‌పై ఎఫ్ఐ ఆర్ నమోదు చేసే అవకాశం ఉంది. ఆ తర్వా త ఏసీబీ యాక్షన్ ప్లాన్ అమలు చేస్తుందనే చర్చ జరుగుతోంది. ఒక వైపు న్యాయ నిపుణులతో సంప్రదించడం, మరోవైపు ఈ- కార్ రేస్ అంశానికి సంబంధించి పూర్తి ఆధారాలతో కేటీఆర్‌కు ఏసీబీ ముందుగా నోటీ సులు అందజేసి విచారణకు పిలిచే అవకాశం ఉన్నట్లుగా సమాచారం. ఒకటి, రెండు సార్లు విచారణకు పిలిచి.. పక్కగా అన్ని అనుమతులు తీసుకుని, విదివిధానాలతో కేటీర్ ను అరెస్టు చేస్తారనే చర్చ వినిపిస్తోంది. అ యితే ఈ-కార్ రేస్‌లో ఏ-1గా కేటీఆర్, ఏ-2గా మున్సిపల్ శాఖకు చెందిన అప్పటి స్పెషల్ సీఎస్ అర్వింద్ కుమార్‌ను చేర్చబోతున్నట్లుగా ప్రభుత్వ వర్గాల్లో ప్రచారం జరు గుతోంది. ఈ-కార్ రేస్‌కు సంబంధించి సంబంధిత అధికారులు భేటీ అయ్యారని రాజకీయ సర్కిల్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది. దీంతో ఏ క్షణంలో ఏమి జరగబోతున్నదనే దానిపై బీఆర్ఎస్, రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొన్నది. ఇదిలా ఉంటే, విద్యుత్ కమిషన్ ఇచ్చిన నివేదికను ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లోనే సభలో ప్రవేశపెట్టి చర్చించాలని ప్రభుత్వం భావిస్తోంది.

# దద్దరిల్లిన అసెంబ్లీ

(మొదటి పేజీ తరువాయి)


ప్రదర్శిస్తూ, నినాదాలు చేశారు. వెల్‌లోకి దూసుకొచ్చి నిరసన తెలిపారు. మరోవైపు, లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, చిత్రహింసలకు గురిచేశారని.. దీనిపై మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా నిరసన తెలపాలని బీఆర్ఎస్ పిలుపు ఇచ్చింది. జైళ్లలో నిర్బంధించి, రైతన్న చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ అమానవీయ, అణచివేత విధానాలను నిలదీయాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ విగ్రహాలకు వినతి పత్రాలు ఇవ్వాలని పిలుపునిచ్చారు. లగచర్ల రైతులపై కేసులను ఎత్తివేసి వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# 1.27లక్షల కోట్లు తొలి ఏడాదే అప్పు

(మొదటి పేజీ తరువాయి)

మండిపడ్డారు. బీఏసీలో పెట్టకుండా రెండు బిల్లులను సభలో పెట్టారని మాత్రమే తాము అన్నామని చెప్పారు. పదేళ్లలో తమ సర్కారు రూ. 4.17 లక్షల కోట్లు మాత్రమే అప్పులు చేసిందని.. అయితే రూ.7 లక్షల కోట్లంటూ సభను తప్పుదారి పట్టించినందుకే భట్టి విక్రమార్కపై ప్రివిలేజ్ మోషన్ ఇచ్చామని స్పష్టంచేశారు. వ్యవసాయ కూలీల అంశంపై కాదని చెప్పారు. దేని మీద ఇచ్చామో స్పీకర్ స్పష్టంచేయాలని డిమాండ్ చేశారు. తాము పూర్తిగా విద్యుత్ బిల్లులు చెల్లించినా డిప్యూటీ సీఎం భట్టి రాజకీయ ఉపన్యాసాలు చేస్తున్నారని విమర్శించారు. ఈ ప్రభుత్వం వడ్డీలుగా కట్టింది రూ.2900 కోట్లు మాత్రమేనని ఆర్బీఐ నివేదిక తెలిపిందని.. కానీ, సర్కారు అబద్ధాలు చెప్తోందని దుయ్యబట్టారు. తాము పూర్తిగా ప్రిపేరై వచ్చామని, ఏ అంశంపైనైనా చర్చించేందుకు సిద్ధమని హరీశ్ సవాల్ విసిరారు.

# జేపీసీకి జమిలి బిల్లు



(మొదటి పేజీ తరువాయి)

ప్రవేశపెట్టకూడదని ఇండియా కూటమి డిమాండ్ చేసింది. అయితే రాజ్యాంగ సవరణ బిల్లు ప్రవేశపెట్టడానికి ప్రత్యేక మెజార్టీ అవసరం లేకపోవడంతో జమిలి బిల్లును కేంద్ర మంత్రి మేఘ్‌వాల్ లోక్‌సభలో ప్రవేశపెట్టారు. సమగ్ర అధ్యయనం కోసం బిల్లును జాయింట్ పార్లమెంటరీ కమిటీ(జేపీసీ)కి పంపాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. బిల్లును జేపీసీకి పంపేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని కేంద్ర మంత్రులు అర్జున్ మేఘ్‌వాల్, అమిత్ షాలు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ జమిలి బిల్లు క్యాబినెట్ ముందుకు వచ్చినప్పుడే జేపీసీకి పంపే అంశాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ప్రతిపాదించినట్టు పేర్కొన్నారు. కాగా జేపీసీ ఏర్పాటుకు ప్రభుత్వం సానుకూలంగా ఉన్నందున త్వరలోనే స్పీకర్ ఓం బిర్లా జేపీసీ సభ్యులను ప్రకటించే అవకాశం ఉంది.

**బీఆర్ఎస్, టీడీపీ మద్దతు**

జమిలి బిల్లుకు మొత్తం 32 పార్టీలు మద్దతు తెలపగా 15 పార్టీలు వ్యతిరేకించాయి. గతంలో ఈ బిల్లుపై తటస్థంగా ఉన్న టీడీపీ ఇప్పుడు సంపూర్ణ మద్దతు తెలిపింది. దీంతోపాటు వైసీపీ, బీఆర్ఎస్, ఏఐడీఎంకే తదితర పార్టీలు బిల్లుకు మద్దతు తెలిపిన పార్టీల జాబితాలో ఉన్నాయి. కాంగ్రెస్ సహా ఇండియా కూటమిలోని శివసేన(యూబీటీ), సమాజ్‌వాదీ పార్టీ, తృణమూల్ కాంగ్రెస్, డీఎంకే, ఆర్జేడీ తదితర పార్టీలు బిల్లును వ్యతిరేకించాయి. ఓటింగ్ సందర్భంగా శివసేన (యూబీటీ) ఎంపీ ప్రియాంక చతుర్వేదీ మాట్లాడుతూ జమిలి బిల్లును రాజ్యాంగంపై దాడిగా అభివర్ణించారు. జమిలి బిల్లు రాజాయంగ మౌలిక స్వరూపానికి విరుద్ధమని.. దీన్ని ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని కాంగ్రెస్ ఎంపీ మనీశ్ తివారీ డిమాండ్ చేశారు. రాజ్యాంగాన్ని ధ్వంసం చేసేందుకు ఈ బిల్లుతో ప్రభుత్వం బిడ్ వేస్తోందని.. జమిలి ఎన్నికలు నియంతృత్వానికి దారితీస్తాయని ఎస్పీ నేత ధర్మేంద్రయాదవ్ మండిపడ్డారు. బిల్లుపై టీఎంసీ ఎంపీ కల్యాణ్ బెనర్జీ మాట్లాడుతూ జమిలి ఎన్నికలంటే రాష్ట్రాల హక్కులనే దెబ్బతీయడమేన్నారు. ఇది ప్రజాస్వామ్యానికి వైరస్ లాంటిదని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం దేశానికి కావాల్సింది జమిలి ఎన్నికలు కాదు ఎన్నికల సంస్కరణలని పేర్కొన్నారు. జమిలి ఎన్నికలు రాజ్యాంగ మౌలిక స్వరూపానికి విరుద్ధమని.. ఇవి అధ్యక్ష తరహా పాలనకు దారితీసి ప్రాంతీయ పార్టీలను దెబ్బతీస్తాయని ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ ఆగ్రహం వ్యక్తం చేశారు. బిల్లును జేపీసీకి పంపాలని ఎన్సీపీ(ఎస్పీ) ఎంపీ సుప్రియా సూలే డిమాండ్ చేశారు. లేదంటే బిల్లును తక్షణమే ఉపసంహరించుకోవాలన్నారు.

అంతకు ముందు బిల్లు ప్రవేశపెట్టే సమయంలో అర్జున్ మేఘ్‌వాల్ మాట్లాడుతూ జమిలి ఎన్నికల నిర్వహణ అంశం కొత్తది కాదన్నారు. 1983 నుంచి ఈ తరహా ఎన్నికలు నిర్వహించాలనే డిమాండ్ ఉందన్నారు. దీనివల్ల రాష్ట్రాల హక్కులకు ఎలాంటి భంగం వాటిల్లదని పేర్కొన్నారు.

# స్కాములు, ఫార్ములాలపై అసెంబ్లీలో చర్చ పెట్టండి

(మొదటి పేజీ తరువాయి)

చర్చ పెట్టాలని డిమాండ్ చేశారు. కొడంగల్ నుంచే రేవంత్‌రెడ్డి పతనం ప్రారంభం అవుతుందని అన్నారు. కొడంగల్‌లోని బీఆర్ఎస్ కార్యకర్తలను కాపాడుకొనే బాధ్యత పార్టీదేనని స్పష్టంచేశారు. తెలంగాణ భవన్‌లో మంగళవారం వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తలతో కేటీఆర్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లగచర్ల నుంచే బీఆర్ఎస్ జైత్రయా త్ర ప్రారంభమవుతుందని, అక్కడి నుంచే సీఎం రేవంత్‌రెడ్డి పతనం మొదలైతుందని అన్నారు. రేవంత్‌కు దమ్ముంటే 15 రోజులు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని సవాల్ విసిరారు. రైతన్నలు, నేతన్నలు,ఆటో డ్రైవర్లు గురుకుల పాఠశాలల నుంచి అన్ని వర్గాల ప్రజల కోసం ప్రభుత్వం ఏం చేసిందో చర్చ పెట్టాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపైన చర్చించిన తర్వాత రేవంత్‌రెడ్డి ఆరోపిస్తున్న కుంభకోణాలు, ఫార్ములా- ఈ వంటి అంశాలపై చర్చ పెడితే తాము సిద్ధంగా ఉన్నామన్నారు. కొడంగల్ ప్రజల కోసం నిలబడిన మాజీ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి ఉక్కుమనిషిగా మారి రేవంత్‌రెడ్డిని భవిష్యత్‌లో తుక్కు తుక్కు చేస్తాడని పేర్కొన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో రేవంత్‌రెడ్డి నక్క వినయాలు ప్రదర్శించి, అడ్డగోలు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారని విమర్శించారు. అధికారం చేపట్టిన తరువాత రైతు రుణమాఫీ మొదలుకొని అన్ని హామీలను తుంగలో తొక్కారని, రుణమాఫీ వంద శాతం పూర్తి కాలేదని విరుచుకుపడ్డారు. రేవంత్ రెడ్డి సొంత ఊరు కొండారెడ్డిపల్లె కానీ రాష్ట్రంలో ఏ గ్రామంలోనైనా ఈ సవాల్‌కు తాను సిద్ధమని చెప్తే ముఖ్యమంత్రి పత్తా లేకుండా పారిపోయారని ఎద్దేవాచేశారు. తెలంగాణలో 30 శాతం కూడా రైతు రుణమాఫీ కాలేదని.. రాహుల్‌గాంధీ మొదలుకొని కాంగ్రెస్ కార్యకర్త దాకా సిగ్గు లేకుం డా అబద్ధాలు చెప్తున్నారని మండిపడ్డారు.

**స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ధిచెప్పడం ఖాయం**

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు రైతులు బుద్ధి చెప్పడం ఖాయమని కేటీఆర్ అన్నారు. ఒక్క ఏడాదిలోనే రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమై హామీలను అమలు చేయలేక ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకుందని చెప్పారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రావాలి అని డిమాండ్ చేస్తున్న రేవంత్‌రెడ్డి సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టిన బీఆర్ఎస్ కార్యకర్తలనే తట్టుకోలేకపోతున్నారని, కేసీఆర్ బయటకు వస్తే వణికిపోతారని అన్నారు. తమ పార్టీ నేత పట్నం నరేందర్‌రెడ్డితోపాటు లగచర్ల రైతుల బెయిల్ కోసం అన్ని రకాలుగా బీఆర్ఎస్ ముందు నుంచి కొట్లాడుతుందని స్పష్టంచేశారు. ఇప్పటికే వారి బెయిల్‌కు సంబంధించిన వాదనలు పూర్తి అయ్యాయని, త్వరలో కోర్టులో న్యాయం లభిస్తుందన్న నమ్మకం తమకు ఉందన్నారు. తమ వెంట నిలబడిన న్యాయవాదులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. తన బెయిల్ గురించి కాకుండా రైతుల బెయిల్ గురించి ఆందోళన చెందుతున్న గొప్ప నాయకుడు నరేందర్ రెడ్డి అని ప్రశంసించారు.

**ఇండస్ట్రియల్ కారిడార్ పేరుతో కొత్త నాటకం**

లగచర్ల భూములు గుంజుకోవాలన్న దుర్మార్గ ఆలోచనతోనే రేవంత్‌రెడ్డి కుటుంబం ఇష్టానుసారంగా వ్యవహరిస్తుందని, ఫార్మా విలేజ్ రద్దు చేశామని చెప్పి మళ్లీ ఇండస్ట్రియల్ కారిడార్ పేరుతో కొత్త నాటకం మొదలు పెట్టిందని కేటీఆర్ ఆరోపించారు. సీఎం సోదరుడు తిరుపతి రెడ్డి జెడ్పీటీసీ కాదని, కనీసం వార్డ్ మెంబర్ కూడా కాదని.. పోలీసులు అండతో అరాచకం చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తంచేశారు. కొడంగల్‌లో సేకరిస్తున్న రైతుల భూములు పరిశ్రమల కోసం కాదని.. అల్లుడి కోసం, అదానీ కోసమేనని ధ్వజమెత్తారు. పరిశ్రమలు పెట్టడం, ఉపాధి కల్పించడమే రేవంత్‌రెడ్డి ప్రాధాన్యం అయితే వెల్దండలో ఉన్న 500 ఎకరాల భూమిలో పరిశ్రమలు పెట్టి ఉపాధి చూపించాలని సవాల్ విసిరారు. లగచర్ల అంశాన్ని వదిలిపెట్టబో మని, అసెంబ్లీ నడిచినన్ని రోజులు లేవనెత్తుతామని స్పష్టంచేశారు. అరెస్టు చేసిన లగచర్ల రైతులను, పార్టీ నేతలను వెంటనే పోలీసులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్, జగదీశ్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, ఎమ్మెల్సీలు దేశపతి శ్రీనివాస్, నవీన్‌రెడ్డి, గోరేటి వెంకన్న, నాయకులు పొన్నాల లక్ష్మయ్య, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చీరల డిజైన్లకు కసరత్తు

చీరల డిజైన్లను పరిశీలిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు



బతుకమ్మ చీరల స్థానంలో స్వశక్తి సంఘాల మహిళలకు ప్రభుత్వం అందించే చీరల డిజైన్ల ఖరారుకు కసరత్తు వేగవంతం చేశారు. స్వశక్తి సంఘాల మహిళలకు ప్రభుత్వం కొత్త డిజైన్లతో రెండేసి చీరలు ఇవ్వాలని నిర్ణయించింది. స్వశక్తి చీరల పథకం ద్వారా సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు 1.30 కోట్ల చీరల ఆర్డర్లు రానున్నాయి. ఇందుకు సంబంధించిన డిజైన్లను టెస్కో ఆధ్వర్యంలో రూపొందించారు. మంగళవారం చాంబర్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితోపాటు మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్, పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్ గౌడ్, వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ప్రభుత్వ సలహాదారు నరేందర్‌రెడ్డి చీరల డిజైన్లను పరిశీలించారు. త్వరలోనే స్వశక్తి సంఘాల చీరల డిజైన్లు ఖరారవుతాయని భావిస్తున్నారు.

# 66 వేల కోట్లు మీ అప్పులకు కట్టే వడ్డీలే

(మొదటి పేజీ తరువాయి)

పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని భట్టి మండిపడ్డారు. పదేళ్లలో చేసిన తప్పులు కప్పిపుచ్చుకోవడానికి బీఆర్ఎస్ నాయకులు ప్రయత్నిస్తు న్నారని చురకలంటించారు. తమ ప్రభుత్వం తెస్తున్న అప్పుల్లో సగం గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు కట్టడానికే సరిపోతున్నాయని విరుచుకుపడ్డారు. పదేళ్ల పాటు బీఆర్ఎస్ చేసిన విధ్వంసాన్ని ఒకేసారి సరిచేయడం వీలుకాదని.. గత ప్రభుత్వం హయాంలో అస్తవ్యస్తమైన రాష్ట్ర ఆర్థిక స్థితిని తిరిగి గాడిలో పెడుతున్నామని పేర్కొన్నారు. బీఆర్ఎస్ మాదిరి కాకుండా రాష్ట్ర ప్రయోజనాలను, ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని పని చేస్తున్నామని ఉద్ఘాటించారు. తాము తీసుకున్న ప్రతి రూపాయి అప్పునకు సరైన ఆధారాలు ఉన్నాయని స్పష్టంచేశారు. కాంగ్రెస్ పార్టీ నిర్మించిన ఓఆర్ఆర్‌ను బీఆర్ఎస్ సర్కారు 30 ఏళ్లకు అమ్ముకుందని ధ్వజమెత్తారు. వారిలా మేమూ అంబానీ, అదానీలకు అమ్ముకుంటే రాబోయే ప్రభుత్వాలు ఎలా మనుగడ సాధిస్తాయన్నారు.

**ప్రజల కోసం పనిచేస్తే ప్రివిలేజ్ మోషన్?**

బీఆర్ఎస్ నేతలు భూస్వామ్య మనస్తత్వంతో తనపై ప్రివిలేజ్ మోషన్ ఇచ్చారని భట్టి అన్నారు. సభలో వ్యవహారాలేమీ తాను బయట మాట్లాడలేదని.. ఓ జర్నలిస్టు ప్రశ్నకు సమాధానంగా కూలీలకు రూ.12 వేల సాయంపై తెలిపానని చెప్పారు. పేదలకు సాయం అందొద్దని బీఆర్ఎస్ నేతలు కోరుకుంటున్నారా? ప్రజల కోసం పనిచేస్తే ప్రివిలేజ్ మోహన్ ఇస్తారా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతలు సభను తమకు అనుకూలంగా నడిపేందుకు రూల్స్ బుక్‌ను సైతం మార్చేశారని ఆరోపించారు. ప్లకార్డులు తీసుకురాకూడదని, నినాదాలు చేయ వద్దని మార్పుచేసినట్టు తెలిపారు. ఇప్పుడు వాళ్లే ఆ రూల్స్‌ను ఉల్లంఘిస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో బీఏసీలో అన్ని పక్షాలు తమ అభిప్రాయాలను తెలిపితే చివరకు స్పీకర్ ఓ నిర్ణయం తీసుకునేవారని.. అలా కాకుండా బీఏసీలో కాగి తాలు పారేసి పోతున్నారని, హరీశ్‌రావుకు నిజం చెప్పే అలవాటు లేదని, ఆయన ప్రతి దీ రాజకీయం చేస్తారని విమర్శించారు. తాను అప్పుల లెక్కలన్నీ కరెక్టుగానే చెప్పానని స్పష్టం చేశారు. అధికారం పోయాక బీ ఆర్ఎస్ నేతలకు మతిపోయిందని ఎద్దేవా చేశారు. హరీశ్‌రావు తప్పుదోవ సభను పట్టిస్తున్నారని మండిపడ్డారు.

# రెవెన్యూ డివిజన్లు, మండలాల గందరగోళాన్ని సరిదిద్దుతాం

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**హైదరాబాద్:** 'గత ప్రభుత్వ హయాంలో కొత్తగా రెవెన్యూ డివిజన్లు, మండలాలను అస్తవ్యస్తంగా ఏర్పాటు చేశారు. దీంతో ఇప్పుడు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ముఖ్యమంత్రి, ఇతర మంత్రులతో చర్చించి వాటిని సరిచేసేందుకు సానుకూల నిర్ణయం తీసుకుంటాం' అని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. మంగళవారం శాసనసభ ప్రశ్నోత్తరాల స మయంలో పెద్దసంఖ్యలో సభ్యులు, రెవెన్యూ డి విజన్లు, మండలాల గందరగోళంపై అడిగిన ప్ర శ్నలకు ఆయన ఈ మేరకు సమాధానమిచ్చారు. చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ సభ్యుడు పల్లా రాజేశ్వరరెడ్డి కోరారు. ఐదు మండలాలున్న చేర్యాల ప్రాంతంలో ప్రజలకు గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయని, పోలీసు సంబంధిత పనులకు హుస్నాబాద్‌కు, వ్యవసాయశాఖ పనులకు గజ్వేల్ కార్యాలయానికి, కలెక్టరేట్ కోసం సిద్దిపేటకు తిరగాల్సి వస్తోందని, దీన్ని సరిదిద్దాల్సిన అవసరముందన్నారు. ముథోల్, తాండూరు, జడ్చర్ల, వేములవాడ, నారాయణఖేడ్, వర్ధన్నపేట, మహబూబాబాద్.. ఇలా పలు నియోజకవర్గాల పరిధిలో నెలకొన్న ఇలాంటి సమస్యలపై సభ్యులు లేవనెత్తారు. చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు అంశం కలెక్టర్ పరిశీలనలో ఉందని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఇలాంటి సమస్యలపై సీఎం, సహచర మంత్రులతో చర్చించి వాటిని సరిదిద్దేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

# 'కేటీఆర్ చేసింది పెద్ద తప్పు.. జైలుకు వెళ్లక తప్పదు'



**హైదరాబాద్:** గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో నగరంలో నిర్వహించిన ఈ కార్ రేస్ వ్యవహారంలో కేటీఆర్ జైలుకు వెళ్లక తప్పదని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అంటున్నారు. కేటీఆర్ చేసింది పెద్ద తప్పు అని, దానికి శిక్ష అనుభవించక తప్పదని స్పష్టం చేశారు. ఆ కేసులో ఏడేళ్ల వరకూ జైల్లో ఉండాల్సి వస్తుందంటూ కోమటిరెడ్డి హెచ్చరించారు. కేటీఆర్ చేసిన తప్పిదానికి బెయిల్ కూడా రాదని, ఆయనకు బెయిల్ రావాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మొక్కుతున్నారని ఎద్దేవా చేశారు. అసెంబ్లీకి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నల్ల దుస్తులు ధరించి రావడం పట్ల మంత్రి కోమటిరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ' కేటీఆర్‌కు బెయిల్ రావాలని మొక్కుతున్నారు. ఎమ్మెల్యేలు శబరిమల వెళ్లడానికి నల్లదుస్తులు ధరించారు. కేటీఆర్ అరెస్టు అయితే శబరిమల వెళ్లి బెయిల్ రావాలని మొక్కుతారు. అంతర్జాతీయ చట్టాల ప్రకారం కేటీఆర్‌కు బెయిల్ వచ్చే చాన్స్ కూడా లేదు.' అని కోమటిరెట్టి పేర్కొన్నారు.

# ఉప్పల్ భగాయత్‌లో ఓ భూ బకాసూరుడు..!

## ప్రభుత్వ భూమి కనిపిస్తే చాలు.. పటాపంచలే..?

**నాలుగేళ్లుగా అక్రమంగా వసూలు చేస్తూ మింగుతున్న దొంగ నాయకుడుపై చర్యలేవి....?**

**అసోసియేషన్ ముసుగులో దర్జాగా ప్రభుత్వ భూమి కబ్జా**

**ప్రభుత్వ భూమిలో పాకవేసి దర్జాగా షెడ్డు నిర్మించి నెలకు రూ.లక్షల అద్దెలు వసూళ్లు**

**కార్పొరేటర్ రజితాపరమేశ్వర్‌రెడ్డి ఫిర్యాదుతో సీజ్**



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్ భాగాయత్ హెచ్ఎండీఏ లే అవుట్‌లో అసోసియేషన్ పేరుతో కొందరు భూములను ఆక్రమించి దర్జాగా దందా చేస్తున్నారు. స్థలాలను కబ్జా చేసి, అక్రమంగా షెడ్డు నిర్మాణం చేసి అద్దెలు కూడా వసూళ్లు చేసుకుంటున్నారు. ఒకటి కాదు, రెండు కాదు ఏకంగా నాలుగు సంవత్సరాలుగా నెలకు లక్ష రూపాయల కిరాయి వసూలు చేసుకుంటూ భగాయత్ అసోసియేషన్ నేతగా చలామణి అవుతున్నారు ఓ నాయకుడు. ఈ విషయాన్ని స్థానిక ఉప్పల్ కార్పొరేటర్ మందముల్ల రజితాపరమేశ్వర్‌రెడ్డి ఫిర్యాదుతో వెలుగులోకి రావడం గమనార్హం.

భగాయత్ అసోసియేషన్ నేత ఆక్రమణలు,కబ్జాలు, షెడ్ల నిర్మాణం, అద్దెల దందాపై ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రడ్డి మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేయడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. మున్సిపల్ అధికారులే ఆశ్చర్య పోయారు. ఎట్టకేలకు మంగళవారం ఉప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు,తన సిబ్బందితో వెళ్లి షెడ్డుకు తాళాలు వేశారు. ఆక్రమణదారులపై కఠినంగా వ్యవహరిస్తామంటూ, వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

### దొంగ కబ్జదారులపై చర్యలు తీసుకోండి

**:- ఉప్పల్ కార్పొరేటర్ రజితాపరమేశ్వర్‌రెడ్డి**

పార్కుల స్థలాలు, డ్రైనేజీ స్థలాలు కబ్జా కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత జిహెచ్ఎంసి అధికారులకు ఆమె సూచించారు. అక్రమార్కులపై ఉక్కుపాదం మోపాలని, అవసరమైతే చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని కార్పోరేటర్ రజితా పరమేశ్వర్ రెడ్డి అధికారులను ఆదేశించారు.



## నూతన గ్రంధాలయ భవనానికి స్థల పరిశీలన

**జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి**

ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 17 వాయిస్ టుడే: పెత్తుల గ్రామంలో నూతన గ్రంథాలయ నిర్మాణం కోసం కేటాయించిన స్థలాన్ని సందర్శించడానికి వచ్చిన మధుసూదన్ రెడ్డి. ఇబ్రహీంపట్నం మండలం, పెత్తుల గ్రామంలో గ్రంథాలయ నిర్మాణం కోసం కేటాయించిన స్థలాన్ని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్ తో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు త్వరలో గ్రామంలో నూతన గ్రంథాలయ భవన నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డితో కలిసి భూమి పూజ చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. మూడు వందల మంది యువత ఉన్న ఈ గ్రామంలో గ్రంథాలయం లేకపోవడం చాలా బాధాకరమని అన్నారు. ఇదే గ్రామం నుండి గతంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా మాజీ చైర్మన్, గ్రామంలో గ్రంథాలయం గురించి, గ్రామ యువత గురించి పట్టించుకోకపోవడం సోంచనీయమని అన్నారు. యువత చదువులో మంచి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలంటే గ్రామంలో గ్రంథాలయం ఉండాలి. పెత్తుల గ్రామంలో గ్రంథాలయ నిర్మాణానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, నిధులు మంజూరు అయ్యేలా బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు శేషాంక్ రెడ్డి, పార్టీ నాయకులు బోడ మహేందర్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు బోడ విజయ్, ధర్మతేజ, పాండు, మల్లేష్, సామ మహేందర్ రెడ్డి, దొడ్డి మహేందర్, సాయి, మధు, భాను, దిలీప్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



## బీసీ,ఎస్సీ,ఎస్టీ గురుకుల హాస్టల్స్‌కు సొంత భవనాలు కేటాయించాలి

**బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేష్**

విద్యానగర్:- డిసెంబర్ 17 ( వాయిస్ టూ డే): బీసీ,ఎస్సీ,ఎస్టీ గురుకుల హాస్టల్స్ కు సొంత భవనాలు కేటాయించాలి అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేష్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. విద్యానగర్లోని బీసీ భవన్ లో బీసీ నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో నీల వెంకటేష్ మాట్లాడుతూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు బీసీ ఎస్సీ ఎస్టీ గురుకుల హాస్టల్ కు మౌలిక వసతులను కల్పించాలని, నాణ్యమైన ఆహారాన్ని అందించాలని డిమాండ్ చేశారు. హాస్టల్స్ లో విద్యార్థుల సంఖ్య అధికంగా ఉండటం వల్ల వర్కర్స్ సమస్య తలెత్తుతున్నది దీన్ని కూడా ప్రభుత్వం ఆలోచించాలి.హాస్టల్స్ లో సమస్యలు ఉన్నట్లయితే విద్యార్థుల విద్య కుంటుపడే అవకాశం ఉందని అన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ గురుకుల హాస్టల్ లకు ప్రభుత్వం బడ్జెట్ను కేటాయించడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు.హాస్టల్స్ సొంత భవనాలు,మౌలిక వసతులు కల్పించని పక్షంలో బీసీ సంఘాలతో,విద్యార్థులతో కలిపి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని తెలిపారు.



## హైదర్ నగర్ డివిజన్లో అని రంగాలలో అభివృద్ధి పరచి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాను

**పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ**

శేరిలింగంపల్లి, డిసెంబర్ 17(వాయిస్ టుడే) శేరిలింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని భాగ్య నగర్ కాలనీ లో గల పలు సమస్యలను చేపట్టి అభివృద్ధి పనులపై కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసిపీ ఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ కాలనీలో పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా భాగ్య నగర్ కాలనీ వాసులు మాట్లాడుతూ కాలనీ లో మౌలిక వసతులు కలిపించినదుకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా కాలనీలో డ్రైనేజి సమస్యను పరిష్కరించి, వరద నీటి కాల్వను నిర్మించాలని, కాలనీలో ట్రాఫిక్ ఇబ్బందులను పరిష్కరించి, మంచి నీటి వ్యవస్థ ను మెరుగుపర్చలని, ఎమ్మెల్యే గాంధీ దృష్టికి తీసుకెళ్లారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ భాగ్యనగర్ కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు కాలనీలో పాదయాత్ర చేశారు. హైదర్ నగర్ డివిజన్ పరిధిలో రకాల మౌలిక వసతులు కలిపించామని తెలిపారు. అతి త్వరలో చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని, వరద నీటి కాల్వ నిర్మాణం పనులు చేపడుతుమని చెప్పారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా రోడ్లను దశల వారిగా చేప్పటి పూర్తి స్థాయిలో రోడ్ల నిర్మాణం పనులు అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు. డ్రైనేజి వ్యవస్థను మెరుగుపరుస్తామని, వరద నీటి నిల్వ లేకుండా చూస్తామని ,సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. మంచి నీటి వ్యవస్థను మెరుగుపరుస్తామని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. అసంపూర్తిగా మిగిలిన రోడ్ల పనులు వెంటనే చేపట్టి ప్రజలకు ఉపశమనం కలిగేలా చూడలని అధికారులకు సూచించారు. అదేవిధంగా ఏ చిన్న సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని, ఎల్లవేళలో ప్రజలకు అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ,, రాజీవ్, వర్క్ ఇన్స్పెక్టర్ మహాదేవ్ మరియు నాయకులు, కార్యకర్తలు, మహిళలు మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

## నాలాలో పడి మృతి చెందిన బాలుడు కుటుంబానికి రూ.5 లక్షలతో పాటు ముజ్మిల్ తండ్రికి ఉద్యోగ అవకాశం

**కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్**



కూకట్ పల్లిబీ డిసెంబర్ 17(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్ పరిధిలోని ఇందిరా గాంధీపురం లో మూడు రోజుల క్రితం నాలాలో పడి మరణించిన ఫతేనగర్ డివిజన్ కు చెందిన ముజ్మిల్ (8) మృతి చెందడంతో బాలుడి కుటుంబానికి న్యాయం చేయవలసిందిగా కోరుతూ కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండిరమేష్ మంగళవారం కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహన్ ను ఆయన కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా రూ. ఐదు లక్షల నష్ట పరిహారం ఇవ్వడంతోపాటు ముజ్మిల్ తండ్రికి ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరారు. ఈమేరకు ఆయన చౌహాన్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య ,యూసఫ్, ఆయాజ్ పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయనిధి భాదితులకు అందజేత

**కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్, జివిఆర్**

శేరిలింగంపల్లి, డిసెంబర్ 17(వాయిస్ టుడే) శేరిలింగంపల్లి నియోజక వర్గం కూకట్ పల్లి డివిజన్ భాగ్ అమీర్ లో లో నివాసం ఉంటున్న ఇ. మధు గౌడ్, తండ్రి సర్వయ్య గౌడ్(40)కు ఆక్సిడెంట్ వలన కాలు ఫ్రాక్చర్ కావడంతో ఆర్టీసీ క్రాస్ రోడ్ లోని శ్రీకర్ హాస్పిటల్లో చికిత్స తీసుకున్నారు. ఈ మేరకు వారు కోలుకున్న తరువాత కూకట్ పల్లి లోని కాంగ్రెస్ కార్యాలయంలో సంప్రదించగా వారికి శేరిలింగంపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిదికి దరఖాస్తు చేయించారు. వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ. 52,500 లు మంజూరు అయ్యాయి. ఆ చెక్కును గొట్టిముక్కల వెంకటేశ్వరరావు కార్యాలయం లో మధు గౌడ్, భార్య సంగీతకు శేరిలింగంపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా సంగీత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జగదీశ్వర్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు..




## డిజిటల్ అరెస్టులనేవే ఉండవు: సైబరాబాద్ సీపీ

రాయదుర్గం: సైబర్ మోసాల్లో బాధితులు వెంటనే 1930 నంబరుకు ఫోన్ చేయాలని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాశ్ మహంతి సూచించారు. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ సమావేశ మందిరంలో ప్రాజెక్ట్ ప్రొటెక్ట్ (ప్రివెంటింగ్ రిస్క్డ్ ఆన్‌లైన్ థ్రో ఎడ్యుకేషన్, కొలాబరేషన్, అండ్ ట్రైనింగ్) కార్యక్రమాన్ని ఆయన మంగళవారం ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. సైబర్ నేరాలు ఏటా ప్రమాదకర స్థాయికి చేరుతున్నాయన్నారు. డిజిటల్ అరెస్టుల భయంతో ప్రజలు తమ బ్యాంకు ఖాతా వివరాలు మోసగాళ్లతో పంచుకుంటున్నారని, అలాంటి అరెస్టులే ఉండవనే విషయాన్ని గ్రహించాలని స్పష్టంచేశారు. డీసీపీ (సైబర్ క్రైమ్స్) శ్రీబాల మాట్లాడుతూ..సైబర్ నేరాల్లో డబ్బేకాక కొన్నిసార్లు ప్రాణాలూ కోల్పోతున్నారని చెప్పారు. వీటిని ఎదుర్కొనేందుకు అవగాహన తప్పనిసరన్నారు. కార్యక్రమంలో సైబర్ నేరాలపై అప్రమత్తం చేసే గోడపత్రికలు, ప్రొటెక్ట్ వాలంటీర్ల టీషర్టులు ఆవిష్కరించారు. డీసీపీలు డాక్టర్ జి.వినీత్, సృజన కర్ణం, ఎస్సీఎస్సీ ప్రధాన కార్యదర్శి రమేశ్ కాజా, సైబర్ సెక్యూరిటీ నిపుణులు ప్రవీణ్ తంగెళ్ల, భానుమూర్తి పాల్గొన్నారు. ప్రొటెక్ట్ అంటే.. ఎస్సీఎస్సీ సీఈఓ నవేద్‌ఖాన్ ప్రొటెక్ట్ గురించి వివరించారు. ఎస్సీఎస్సీ (సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్), పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ప్రాజెక్ట్ ప్రొటెక్ట్‌లో 60 మంది వరకు ఎస్సీఎస్సీ వాలంటీర్లు, పోలీసులు, ట్రాఫిక్ వాలంటీర్‌లు ఉంటారు.

## గురునానక్ యూనివర్సిటీలో విద్యార్థి మిస్సింగ్

**పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన**

**మాకు న్యాయం చేయాలి**

**పోలీసులను వేడుకుంటున్న తల్లిదండ్రులు**



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 17 వాయిస్ టుడే: రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం సమీపంలోని గురునానక్ యూనివర్సిటీలో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి విష్ణు కనిపించడం లేదంటూ సోమవారం ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ లో తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. వికారాబాద్ జిల్లా, మోమిన్ పేట్ మండలం, రాంనాథ్ పల్లిగూడకు చెందిన కొత్తగాడి బాలరాజ్ మంజుల దంపతులు వ్యవసాయం చేస్తూ విష్ణును గురునానక్ యూనివర్సిటీలో చదివిస్తున్నారని తెలిపారు. విద్యార్థి విష్ణుకు అతని తల్లిదండ్రులు ఫోన్ చేసినా లిఫ్ట్ చేయకపోవడంతో తోటి విద్యార్థికి ఫోన్ చేయగా మీ అబ్బాయి ఫోను హాస్టల్ రూమ్ లోనే ఉందని మూడు రోజులుగా అతను రావడం లేదు అంటూ తెలపడంతో వెంటనే కళాశాలకు కుటుంబ సభ్యులు చేరుకున్నారు. గురునానక్ యూనివర్సిటీ యాజమాన్యాన్ని సంప్రదించగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ సమాధానం చెప్పడంతో విద్యార్థి విష్ణు కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. మా అబ్బాయి గురునానక్ యూనివర్సిటీలో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్న విష్ణు కనబడటం లేదని ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ లో విద్యార్థి తల్లిదండ్రులు సోమవారం ఉదయం ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. రెండు రోజులుగా 200 కిలోమీటర్ల నుండి ఇక్కడికి వస్తున్నాం కానీ మాకు మాత్రం పోలీస్ స్టేషన్ నుంచి గాని కళాశాల యాజమాన్యం నుండి గాని ఎటువంటి సరైన సమాధానం దొరకడం లేదని తల్లిదండ్రులు, బంధువులు వాపోతున్నారు. మాకు న్యాయం చేయాలంటూ పోలీసులను వేడుకుంటున్నారు.



## రామంతాపూర్ బగాయత్ కాలనీల అభివృద్ధికి కృషి చేస్తా

**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- రామంతాపూర్ భగాయత్ బాలకృష్ణ నగర్ కాలనీలో డ్రైనేజీ సమస్య తీవ్రత గా ఉండడం వలన విష జ్వరాల బారిన పడుతున్నారని,ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి 71,40,000 వ్యయంతో డ్రైనేజీ లైను మంజూరు చేయించడం జరిగింది. వారు మంగళవారం రోజు మాజీ కార్పొరేటర్ గంధం జోత్స్నా నాగేశ్వరావు తో కలిసి కాలనీలో పర్యటించి కాలనీ వాసులతో మాట్లాడి కాలనీలో ఏవైతే సమస్యలు ఉన్నాయో వాటన్నిటిని త్వరలో పరిష్కరిస్తానని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో కాలనీ వాసులు జహంగీర్ -గౌరవ అధ్యక్షులు ,స్వామీ -కాలనీ అధ్యక్షులు,మహేశ్వర్ రెడ్డి, అధ్యక్షులు,నరసింహ రెడ్డి,విజేందర్ రెడ్డి,నాగేష్ ,రాములు ,మల్లేష్ ,జాన్ ముల్లార్,శోభన్,కాశం గౌస్ బిఆర్ఎస్ నాయకులు సురం శంకర్,చాంద్ పాషా,నరేష్,బోసాని పవన్,ప్రశాంత్ గౌడ్ ,మహేందర్,మందపాటి శ్రీనివాస్ రెడ్డి,అనంద్,సాయి,సురేష్ తదితరులు పాల్గోన్నారు.



ఉప్పల్ గోల్డెన్ బర్డ్స్ సీనియర్ సిటిజన్స్ సభ్యులు అక్టోబర్ నవంబర్,డిసెంబర్ నెలలో జన్మించిన వారి జన్మదినోత్సవాలు మంగళవారం రోజు జరిగిన సర్వసభ్య సమావేశంలో ఘనంగా జరుపుకున్నారు. - ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిది)



## అయ్యప్ప స్వాములకు భిక్ష

చిగురుమామిడి, డిసెంబర్ 17:(వాయిస్ టుడే) చిగురుమామిడి మండలంలోని సుందరగిరి గ్రామం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో మంగళవారం పెండెం కిషన్ అయ్యప్ప స్వాములకు బిక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారు. అంతకుముందు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించి అయ్యప్ప స్వాములకు స్వయంగా భిక్ష వడ్డించారు. అయ్యప్ప స్వాములు కిషన్ స్వామిని గురు స్వాములు ఘనంగా ఆశీర్వదించారు. కిషన్ మాట్లాడుతూ ఈ ఆలయంలో ప్రతి ఏటా ఈ బిక్ష సంప్రదాయం కొనసాగిస్తున్నానని, తెలిపారు. 25 మంది స్వాములకు భిక్ష ఏర్పాటు చేశారు. స్వాములకు బిక్ష ఏర్పాటు చేసే కార్యక్రమం నాకెంతో సంతృప్తిని ఇచ్చిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుందరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ అర్చకులు, గురుస్వామి శేషం నరసింహచార్యులు, బొల్లి శ్రీనివాస్ స్వామి, పెసరు సంతోష్ స్వామి, బుల్లి రంజిత్ స్వామి, రాజ్ కుమార్ స్వామి, బాలయ్య స్వామి, గోపీనాథన్ స్వామి, సందబోయిన హరీష్ స్వామి, నాగరాజు స్వామి, శ్రీనివాస్ స్వామి, సదానందం స్వామి, సాయి, అనిల్ స్వాములు తదితరులు పాల్గొన్నారు.



## యాదవ సంఘం భవనానికి భూమి పూజ చేసిన సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి

కరీంనగర్ రూరల్, డిసెంబర్ 17( వాయిస్ టుడే): కరీంనగర్ రూరల్ మండలం బొమ్మకల్ గ్రామంలో యాదవ సంఘం భవనానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, నియోజక వర్గ ఇంచార్జి పురుమళ్ల శ్రీనివాస్ తో కలిసి భూమి పూజ చేశారు. అనంతరం రజ్వీచమన్ లోని కూడళ్ల వద్ద ఏర్పాటు చేసిన హైమాస్ లైట్లను ప్రారంభించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నగరంతో పాటు మున్సిపాలిటీలు మరియు గ్రామాలలో అవసరమైన దగ్గర కమ్యూనిటీ భవనాలు, రోడ్లు, మురికి కాలువలు నిర్మించడానికి ప్రణాళికలు సిద్ధం చేశామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని అందులో భాగంగానే పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగిందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. యాదవ సంఘ భవనానికి పది లక్షల రూపాయలు మరియు హైమాస్ లైట్లకు రెండున్నర లక్షలు మంజూరు చేయడం జరిగిందని మూడు నెలల్లో పనులు పూర్తి చేస్తామని నరేందర్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాంరెడ్డి రాంరెడ్డి,డిఈ రాజేంద్ర ప్రసాద్,ఏఈ రమేష్, సాయిని తిరుపతి,శ్రీధర్ రెడ్డి, రాజిరెడ్డి,కాల్వ మల్లేశం,కాల్వ మురళి, కాల్వ అశోక్ పాల్గొన్నారు.



## ముదిరాజ్ మాదిగ రెండు సంఘాలకు 3 లక్షల ప్రోసిడింగ్ పత్రాలు అందజేసిన సురభి నవీన్

వాయిస్ టుడే : మెట్పల్లి ఇబ్రహీంపట్నం రిపోర్టర్ డిసెంబర్ :17 : జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని 6వ వార్డులోని ముదిరాజ్ సంఘానికి 3 లక్షలు మాదిగ సంఘానికి 3లక్షలు ప్రోసిడింగ్ కాపీలను సంఘ సభ్యులకు అందజేసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ కార్యక్రమంలో మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మా ప్రధాని నరేంద్ర మోడీ మనకు ఎన్నో పథకాలు ఇస్తున్నారని వాటిని మనం సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కౌన్సిలర్స్ పెండెం గణేష్, మాడవేని నరేష్,బీజేపీ SC మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సొరుపాక రమేష్,జగిత్యాల జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి ఇందూరి తిరుమలవాసు,బీజేపీ జిల్లా OBC ప్రధాన కార్యదర్శి,జిల్లా ముదిరాజ్ యూత్ అధ్యక్షులు ఉరుమడ్ల చరణ్,కోరుట్ల పట్టణ బీజేపీ ఉపాధ్యక్షులు ఎర్ర రాజేందర్,బీజేపీ సినియర్ నాయకులు గందే నవీన్,ఇల్లుటపు రమేష్, గుద్దేటి రాజేందర్,జాగిలం భాస్కర్,జాగిలం శంకర్, ఉరుమళ్ళ శ్రీనివాస్, ఉరుమళ్ళ వెంకటి,షోప్పరి రవి,సొప్పరి శంకర్,జాగిలం వేణు,కరుణాకర్,జాగిలం లక్మి నర్సయ్య,దొంతుల సత్తయ్య, ఎల్లల నారాయణ రెడ్డి, నీలగిరి సాయి కుమార్,మరియు బీజేపీ, BJYM నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## జిల్లాలోనే మోడల్ పోలీస్ స్టేషన్ ముదిగొండ: సి పి సునీల్ దత్

ముదిగొండ మండలం డిసెంబర్ 17 వాయిస్ టుడే: ముదిగొండ పోలీస్ స్టేషన్ను సందర్శించిన కమిషనర్ ఆఫ్ పోలీస్ సునీల్ దత్.ఈ సందర్భంగా కమిషనర్ కు సీఐ మురళి పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతించారు. అనంతరం పోలీస్ స్టేషన్ తో పాటు పరిసరాలను పరిశీలించారు.ఆహ్లాదకర వాతావరణంతో పాటు ప్రశాంతతమైన వాతావరణంలో స్టేషన్ను నూతన అంగులతో ఆధునికరించిన ఎస్హెచ్ఓ సీఐ మురళిని మెచ్చుకొని అభినందించారు. అనంతరం సీఐతో మాట్లాడి క్రైమ్ రేట్ని అడిగి తెలుసుకున్నారు. పలు కేసులకు సంబంధించిన రికార్డులను పరిశీలించి నేరాల నియంత్రణకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పిర్యాదులు పెండింగ్ లేకుండా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సిపి సునీల్ దత్ సీఐ మురళికి సూచించారు.ఈ కార్యక్రమంలో రూరల్ ఏసిపి తిరుపతి రెడ్డి, ఎస్సైలు గజ్జల నరేష్,అనంత రాములు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# జాతీయ పెన్షనర్స్ డే కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్

ఖమ్మం, డిసెంబర్ 17 ( వాయిస్ టుడే ): పెన్షనర్లు సమాజానికి స్ఫూర్తి ప్రదాతలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జాతీయ పెన్షనర్స్ డే సందర్భంగా స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పెన్షనర్స్ డే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు.



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మా కుటుంబం నాలుగు తరాలుగా ప్రభుత్వం తరపున ప్రజలకు సేవ చేస్తున్నామని, పెన్షనర్లు సమాజానికి స్ఫూర్తి ప్రదాతలని, కష్టాలు ఉన్నప్పుడు, ఆపద సమయాల్లో పెద్దలు ఇచ్చే సలహాలతోనే వాటి నుంచి బయట పడతామని తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా వేలాది మంది పడిన శ్రమ ఫలితంగా నేడు సమాజానికి ఒక చక్కటి వ్యవస్థ అందుబాటులో ఉందని అన్నారు. ఒక దరఖాస్తు మా దగ్గరికి వస్తుందంటే అది పరిష్కారమవుతుందని గతంలో అధికారులు చూపించిన నమ్మకం మాత్రమేనని అన్నారు. నేడు జరుగుతున్న అభివృద్ధి గత కొన్ని సంవత్సరాలుగా మీరు చేసిన కృషి ఫలితమేనని అన్నారు.

జిల్లా ఆసుపత్రిలో పెన్షనర్లు, సీనియర్ సిటిజన్స్ కు వైద్య చికిత్స అందించేందుకు ప్రతి శుక్రవారం ప్రత్యేక విభాగం పని చేస్తుందని, సీనియర్ సిటిజన్స్ కు అవసరమైన ఐదు, ఆరు రకాల ప్రత్యేక వైద్యులు ఒకే చోట అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తారని, దీనిని వినియోగించుకోవాలని, ఈ సేవలపై విస్తృతంగా ప్రచారం చేయాలని కలెక్టర్ కోరారు. సీనియర్ సిటిజన్స్ కోసం జిల్లా కలెక్టరేట్ లో ర్యాంప్ పక్కన ప్రత్యేకంగా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేస్తున్నామని, కలెక్టరేట్లో సీనియర్ సిటిజన్స్ కు ఏ శాఖతో పని ఉన్నప్పటికీ ఒకే దగ్గర దరఖాస్తులు తీసుకొని, వాటిని సంబంధిత శాఖలకు కేటాయించి పరిష్కారం అయ్యేలా చూస్తామని, వారం రోజుల వ్యవధిలో ఈ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని అన్నారు. పెన్షనర్స్, సీనియర్ సిటిజన్స్ కోసం అనువైన స్థలాన్ని ఎంపిక చేసి అప్పగించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. పెన్షనర్స్ అనుభవం ఉపయోగించుకునేందుకు ప్రతి నెలా కలెక్టరేట్ లో సీనియర్ సిటిజన్స్ టాక్ ఏర్పాటు చేస్తున్నామని, ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ వచ్చి నూతన ఉద్యోగులకు తమ అనుభవాలు అందించాలని కలెక్టర్ కోరారు. ముందుగా పెన్షనర్స్ తమ అభిప్రాయాలను తెలియజేసారు. అనంతరం జిల్లా కలెక్టర్ పెన్షనర్ లను సన్మానించారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన తుంబూరు దయాకర్ రెడ్డి

ఖమ్మం బ్యూరో,డిసెంబర్ 17 ( వాయిస్ టుడే): తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంప్ కార్యాలయంలో మంగళవారం సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ చెక్కులను మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణ కుమారి లబ్దిదారులకు అందించారు. ఖమ్మం రూరల్ మండలంలో 54 మంది లబ్ధిదారులకు రూ. 15,89,500 విలువ చేసే చెక్కులను, తిరుమలాయపాలెం మండలంలో 35మంది లబ్ధిదారులకు రూ. 13,43,000 చెక్కులను పంపిణీ చేశారు. మొత్తంగా 89మంది లబ్దిదారులకు రూ. 29,32,500 విలువ చేసే చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కళ్లెం వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కర్లపూడి భద్రకాళి, తిరుమలాయపాలెం మాజీ ఎంపీపీ మంగీలాల్ , ఒకటవ డివిజన్ కార్పొరేటర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



## సెమీ క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న నందిని విక్రమార్క.

మధిర, డిసెంబర్17 ( వాయిస్ టుడే ): ప్రిన్సిపాల్ ఆన్ బేబీ సిస్టర్ కరస్పాండెంట్ మేరీ థామస్ సిస్టర్ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయలు,విద్యార్థులు ప్రత్యేక బ్యాండ్ తో స్వాగతం పలికారు... కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు వివిధ వేషధారణలో ఉన్న చిన్నారులను చూసి మల్లు నందిని విక్రమార్క మురిసిపోయారు వారితో ఆహ్లాదంగా గడిపారు అనంతరం స్కూల్ యాజమాన్యం వారు మల్లు నందిని విక్రమార్క ని ఘనంగా సత్కరించారు

ఈ సందర్భంగా మల్లు నందిని విక్రమార్క మాట్లాడుతూ మన జీవితాలు బాగుపడలి అనే మార్గాన్ని చూపించిన రక్షకుడు యేసుక్రీస్తు,ప్రేమ దయా కరుణ తోనే మన జీవితాలు బాగుపడాలి అని లోకంలో ఎలా బ్రతకాలి అని నేర్పించిన ఆరక్షకుడే మన పాపాల్ని తొలగించడానికి సిలువ పైన ఆయన రక్తాన్ని చిందించి త్యాగం చేశారు.. కాబట్టి ఆ మహానుభావుడు పుట్టిన సందర్భంగా మీ అందరికీ నా తరపున మల్లు భట్టి విక్రమార్క తరపున హ్యాపీ క్రిస్టమస్ మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలు అని తెలియజేశారు. ఈ కార్యక్రమం%జ%లో వివిధ హెూదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు అనుబంధ సంఘాల నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి పై నిరసన తెలిపిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు

### అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేత



ఖమ్మం బ్యూరో,డిసెంబర్ 17 (వాయిస్ టుడే): ఖమ్మం నగర పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై ప్రభుత్వ విధానాన్ని తీవ్రంగా ఖండించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, మరియు ముఖ్య నాయకులు.. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, ఖమ్మం నగర పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు మాట్లాడుతూ రైతుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం వహిస్తున్న మొండివైఖరిని తీవ్రంగా ఖండిస్తూ : లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, అమానవీయ, అణిచివేత విధానాలను తీవ్రంగా ఖండిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే బేషరతుగా విడుదల చేయాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. రైతులపై కక్ష వైఖరి అవలంబిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరి మార్చుకోకపోతే తీవ్ర స్థాయిలో బిఆర్ఎస్ పార్టీ గిరిజన రైతుల పక్షాన ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మీ ఆధార్ పార్టీ కార్యకర్తలు నాయకులుపాల్గొన్నారు.

# శ్రమదోపిడికి అలవాటు పడుతున్న పాలకులు

### ఆఫ్ నేత తిరుమలరావు ద్వజం

ఖమ్మం, డిసెంబర్ 17 ( వాయిస్ టుడే ): అంతరాలు , వివక్షలు నుంచి ప్రజల్ని కాపాడాల్సిన పాలకులు తామే శ్రమదోపిడికి పాల్పడుతున్నాయని ఆమ్ఆద్మీపార్టీ తెలంగాణా నేత ,కవి, రచయిత, జర్నలిస్టు నల్లమోతు తిరుమల రావు ద్వజం ఎత్తారు. మంగళవారం స్థానిక ధర్నా చౌక్ లో కస్తూరిబా పాఠశాలలబోధన, బోధనేతర సిబ్బంది జరుపుతున్న సామూహిక నిరాహార దీక్షలు నుద్దేశించి సంఘీబావంగా ప్రసంగించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాల్సిన పాలకులు కస్తూరిబా గాంధీ పాఠశాలలలో సిబ్బందికి గత పదిహేనేళ్లుగా ఎట్టి చాకిరి చేయించుకొని తాత్కాలిక వేతనాలు ఇస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉపాద్యాయులు కంటే ఎక్కువ బాధ్యత గా ఉద్యోగాలు చేస్తున్న వీరి పట్ల వివక్ష ఎందుకు ప్రదర్శిస్తున్నారని ఆయన ప్రశ్నించారు.గతపదేళ్ళుగా టీఆర్ఎస్ ప్రభుత్వం, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వీరిపట్ల



వివక్షత ప్రదర్శిస్తున్నారని ఆయన విమర్శించారు.ప్రభుత్వ పాఠశాల వ్యవస్థను నిర్వీర్యం చేసిన పాలకులు శ్రమకు తగ్గ వేతనాలు ఇవ్వకుండా బాలికా సాధికారిత ఎలా సాధిస్తారని ఆయన ఎద్దేవా చేశారు.ప్రభుత్వరంగంలోని అన్ని పాఠశాలలు ఒకే గొడుగు క్రిందకు తెచ్చి కస్తూరిబా సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రభుత్వ సిబ్బందిగా గుర్తించి టైంస్కేలు ఇవ్వాలని ఆయన కోరారు. గతవారం రోజులుగా కస్తూరిబా విద్యాలయాలు ఉపాద్యాయులు, సిబ్బంది వేలసంఖ్యలో విధులను బహిష్కరించి కలెక్టర్ కార్యాలయం వద్ద సామూహిక నిరాహార దీక్షలు జరుపుతున్న ప్రభుత్వంకు చీమ కుట్టిన నొప్పి కూడా లేదని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా తెలంగాణా రాష్ట్ర విద్యా కమీషన్, రాష్ట్ర ప్రభుత్వం వీరి మొర ఆలకించాలని ఆయన కోరారు. కస్తూరిబా పాఠశాల సిబ్బంది మిలిటెంట్ పోరాటాన్ని ఆయన అబినందించారు.కస్తూరిబా సిబ్బంది చేస్తున్న న్యాయ మైన పోరాటానికి తమమద్దతు ఉంటుంది అని ఆయన తెలిపారు.ఈనిరాహారదీక్షాశిబిరంలో ఆమ్ఆద్మీపార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు స్వర్ణ సుబ్బారావు, సంగమేశ్వర ప్రసాద్, కస్తూరిబా సిబ్బందిరాష్ట్ర కార్యదర్శిఝాన్సీ, కస్తూరిబా సిబ్బంది జిల్లా నాయకులు మహబూబ్ పాషా ప్రసంగించారు.

# జమిలి వెనుక నియంత పాలన కుట్ర

## కమ్యూనిస్టుల అవసరం పెరుగుతుంది బాగం హేమంతరావు




ఖమ్మం బ్యూరో, డిసెంబర్ 17 ( వాయిస్ టుడే ): జమిలి ఎన్నికల వెనుక బిజెపి కుట్ర దాగి ఉందని నియంతృత్వం వైపు మోడీ ఆలోచనలు సాగుతున్నాయని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు ఆరోపించారు. బిజెపి, ఆర్ఎస్ఎస్లు జమిలి ఎన్నికలలో మతోన్మాదం ద్వారా లబ్ది పొందాలని చూస్తున్నాయని ఇది దేశ ఫెడరల్ స్ఫూర్తికి – విరుద్ధమన్నారు. చింతకాని, కొణిజర్ల మండలాలు, పాలేరు, ఖమ్మం నియోజక వర్గాల సిపిఐ సంయుక్త సమావేశం మంగళవారం స్థానిక గిరిప్రసాద్ భవన్లో మహ్మద్ సలాం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన హేమంతరావు మాట్లాడుతూ గడిచిన 11 సంవత్సరాలుగా బిజెపి భారత రాజ్యాంగాన్ని మార్చేందుకు ప్రయత్నిస్తూనే ఉందని తాము ఈ దేశాన్ని శాశ్వతంగా పాలించాలన్నదే బిజెపి, ఆర్ఎస్ఎస్ల లక్ష్యమని – ఆరోపించారు. భారతదేశం సువిశాల ప్రజాస్వామిక దేశమని విభిన్న మతాల, భాషల, సంస్కృతుల సమ్మేళనమని ప్రాంతానికో భావన ఉండే ఈ దేశంలో జమిలి ఎన్నికలు ప్రజాభిప్రాయాన్ని ప్రస్ఫూటింపచేయలేవన్నారు. ఇప్పటికే – మత చిచ్చుకు తెరలేపిన బిజెపికి దేశ రాజ్యాంగంపై నమ్మకం లేదన్నారు. ప్రపంచ వ్యాప్తంగా మారిన రాజకీయ, ఆర్థిక, సామాజిక పరిస్థితుల నేపథ్యంలో కమ్యూనిస్టుల అవసరం పెరుగుతుందని హేమంతరావు తెలిపారు. దేశంలో పాలన కార్పొరేట్లు, సంపన్న వర్గాల కోసమే సాగుతుందన్నారు. దేశంలో కమ్యూనిస్టులు బలంగా ఉన్నప్పుడు పేదలు, కార్మికులకు అనుకూలమైన చట్టాలు వచ్చాయని ప్రస్తుతం పేదల కోసం ఉన్న పథకాలు కమ్యూనిస్టుల పోరాట ఫలితంగా వచ్చినవే అన్నారు. పెరుగుతున్న ఆర్థిక అంతరాలు, నిర్బంధాలు, సంపన్న అనుకూల శాసనాలు, వ్యవసాయ రంగం సంక్షోభం, కార్పొరేటీకరణ కారణంగా ప్రజలు కమ్యూనిస్టులు బలంగా ఉంటే ఈ పరిస్థితి ఉండేది కాదన్న భావనలో ఉన్నారని హేమంతరావు తెలిపారు. కమ్యూనిస్టులు బలపడటం చారిత్రిక అవసరమన్నారు. 1925 డిసెంబర్ 26న ఆవిర్భావించిన భారత కమ్యూనిస్టు పార్టీ శత వసంతంలోకి అడుగుపెడుతుందని, శత సంవత్సర సంబురాలను ఏడాది పొడవునా నిర్వహించనున్నట్లు హేమంతరావు తెలిపారు. డిసెంబర్ 26న ఖమ్మంలో రెడ్ షర్ట్ వాలంటీర్ల కవాతు, వేలాది మందితో ప్రదర్శన నిర్వహించనున్నట్లు తెలిపారు. –వంద సంవత్సరాల పోరాట చరిత్ర, సాధించిన విజయాలు, పోరాట ఘట్టాలను నేటి తరానికి తెలియజేసేందుకు సభలు, సమావేశాలు, సెమినార్లు నిర్వహించనున్నామన్నారు. నాటి పోరాట ఘట్టాలను తెలియజేసేందుకు సాహిత్య, సంస్కృతిక రంగాలను వినియోగించు కోనున్నామని హేమంతరావు తెలిపారు. డిసెంబర్ 30న –నల్లగొండలో శత సంవత్సర ప్రారంభ సభ జరుగుతుందన్నారు. ఈ సభకు ఖమ్మంజిల్లా నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలను తరలించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, –రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, యర్రాబాబు, –ఎస్ కె జానిమియా, కొండపర్తి గోవిందరావు, సిద్దినేని కర్ణకుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు పోటు కళావతి, తాటి –వెంకటేశ్వరరావు, తోట రామాంజనేయులు, పగడాల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ళ సర్వేను పక్కాగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి వాయిస్ టుడే డిసెంబర్ 17: మంగళవారం బిక్నూర్ మండలం అంతంపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇళ్ళ సర్వే ను పకడ్బందీగా నిర్వహించాలని, లబ్ధిదారురాలు పూర్తి సమాచారాన్ని సేకరించి యాప్ లో పొందుపరచాలని తెలిపారు. ప్రస్తుతం నివసిస్తున్న ఇల్లుతో పాటు లబ్ధిదారురాలు ఫోటో, స్వంత ఇల్లు అయితే డాక్యుమెంట్లు, లేదా ఇంటి పన్ను చెల్లించిన రసీదులను యాప్లో అప్లోడ్ చేయాలని తెలిపారు. ఇల్లు కట్టుకొనుటకు గల స్థలము దాని డాక్యుమెంట్లను యాప్ లో పోందుపరచాలని తెలిపారు. వారి జీవన స్థితి గతులను, కుటుంబ వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారిని రజిత, డివిజనల్ పంచాయతీ అధికారి పి.వి.శ్రీనివాస్, తహసీల్దార్ శివ ప్రసాద్, ఎంపీడీఓ రాజ్ కిరణ్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.



## పరామర్శించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్

జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని ఏకీన్ పూర్ 6వ వార్డ్ 126 బూత్ అధ్యక్షులు సంపతి మల్లేశం గారి తండ్రి కొద్ది రోజుల క్రితం మరణించడంతో మంగళవారం వారి నివాసానికి వెళ్లి వారిని వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ వారితోపాటు బీజేపీ బీజేవైఎం నాయకులు,కార్యకర్తలు పరామర్శించారు.




## 2024 డి. ఎస్. సి ఉపాధ్యాయులకు సర్వీస్ పుస్తకాల పంపిణీ

### హాజరైన రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, చేవెళ్ల మండల విద్యాధికారి ఎల్. పురందాస్

చేవెళ్ల...డిసెంబర్ 17(వాయిస్ టుడే)చేవెళ్ల మండలంలోని పి.ఆర్ .టి.యు ఆధ్వర్యంలో నూతనంగా డి. ఎస్. సి 2024 ద్వారా నియామకం అయిన ఉపాధ్యాయులు ప్రవళిక, అర్చన, అరుణ, లలిత, ఆఫ్రిన్, అలివేలు మంగ,భరత్ కుమార్, రాజేందర్,రాఘవేందర్ కు సర్వీస్ పుస్తకాలు అందించారు. పి. ఆర్. టి. యు సంఘం ఉపాధ్యాయుల సమస్యలు పరిస్కారించడం లో ముందు ఉంటుందనీ, నూతన ఉపాధ్యాయులకు ఐ. డి. నెంబర్, ప్రాన్ నెంబర్ ఇప్పించడం లో మండల శాఖ కృషి చేసి, మహిళా ఉపాధ్యాయులకు చైల్డ్ కేర్ లీవ్స్ ఇప్పించడం, 5 ప్రత్యేక సెలవులు సాధించడం, గత 50 సంవత్సరాలనుండి అనేక జి. ఓ. లు ఇప్పించిన సంఘం పి ఆర్ టి యు అని అధ్యక్షులు మహేందర్ రెడ్డి అన్నారు. సి. పి. ఎస్ సాధించే దిశగా పి. ఆర్. టి. యు కృషి చేస్తుందని, ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి అన్నారు.

ఈ కార్యక్రమం లో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎస్. మహేందర్ రెడ్డి,రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కె. కృష్ణారెడ్డి,చేవెళ్ల మండల విద్యాధికారి ఎల్. పురందాస్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జయకృష్ణ , రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బలరాం , రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కృష్ణ ప్రకాష్ రెడ్డి , టి. జి. ఎస్. సి.పి. ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు దర్శన్ గౌడ్ జిల్లా కార్యదర్శి వినోద్ షాబాద్ అధ్యక్షులు కృష్ణ , మొయినాబాద్ ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి , చేవెళ్ల మండల పి. ఆర్. టి. యు. అధ్యక్షులు దయానంద్, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, అధ్యక్షులు నర్సింహా రెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు జాన్సన్ కార్యదర్శి శివకుమార్ మహిళా ఉపాధ్యక్షులు సంగీత, మహిళా కార్యదర్శి అనిత , రవీందర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, శంకర్, రాంచంద్రయ్య, బాలాజీ,అనుసుజ, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి యూనిట్లను క్షేత్ర స్థాయిలో సందర్శించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం బ్యూరో, డిసెంబర్ 17 ( వాయిస్ టుడే ): ప్రజలలో నమ్మకం కలిగిస్తూ వ్యాపారాలను విస్తరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఇందిరా మహిళా శక్తి పథకం యూనిట్ లబ్దిదారులకు సూచించారు. మంగళవారం సింగరేణి మండలంలో ఇందిరా మహిళా శక్తి పథకం క్రింద స్వశక్తి మహిళా సంఘాలు ఏర్పాటు చేసిన వివిధ యూనిట్ లను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పరిశీలించారు. కారేపల్లిలో ఇందిర మహిళా శక్తి పథకంలో విజేత ఎస్.హెచ్.జి మహిళ సమైక్య సభ్యురాలు కె. కళమ్మకు మంజూరైన యూనిట్ మణి హోమ్ ఫుడ్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రారంభించారు.



వెన్నెల గ్రామ గ్రూప్ సంఘం సభ్యురాలు కళావతి ఉపేందర్ కు మంజూరై నడుపుతున్న యూనిట్ వెంకటేశ్వర ఆటోమొబైల్ షాపు ను, సాయిరాం ఎస్.హెచ్.జి సమైక్య సభ్యురాలు టి. రూపకు మంజురై నడుపుతున్న వర్ష బ్యూటి పార్లర్ సెంటర్ ను, ఇందిర ప్రియదర్శిని గ్రూప్ సభ్యురాలు గంగరబోయిన లక్ష్మి కాంతమ్మ సత్యంకు మంజూరైన యూనిట్ మురళీ మెస్, వెజ్ అండ్ నాన్ వెజ్ కర్రీ పాయింట్ ను కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, మణి హోం ఫుడ్ దగ్గర ఏ పదార్ధాలు అమ్ముతున్నారు, యూనిట్ ఏర్పాటుకు ఎంత ఖర్చు అవుతుంది, పిల్లలు ఏం చదువుకున్నారు వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు.

వర్ష బ్యూటీ పార్లర్ వ్యాపారం ఎలా నడుస్తుంది, పెళ్ళి సమయంలో మేకప్ పనులు ఎలా ఉంటాయి, మేనిక్యూర్ పెడిక్యూర్ వంటి కొత్త సేవలు అందించాలని, పార్లర్ కు వచ్చే కస్టమర్లతో మంచి పేరు డెవలప్ చేసుకోవాలని అన్నారు. మెస్ నిర్వాహకురాలి కోరిక మెరకు మెస్ లో భోజనం చేశారు. కూరలు రుచిగా ఉన్నాయని, భోజనం చాలా బాగుందని కలెక్టర్ కితాబిచ్చారు. వండే పదార్థాలలో శుచి, శుభ్రతను పాటిస్తూ నాణ్యతలో లోపం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్లాస్టిక్ ప్లేట్స్, కవర్స్ వాడకుండా నిషేదించాలని వాటికి ప్రత్యామ్నాయంగా అరటి అకులు ఉపయోగించాలని కలెక్టర్ సూచించారు. వంట అద్భుతంగా ఉందని ఇదే పద్ధతి కొనసాగిస్తూ నమ్మకం పెంచుకుంటూ వ్యాపారం సాగించాలని ఆకాంక్షించారు. వెంకటేశ్వర ఆటోమొబైల్ షాపు ఏర్పాటు కోసం రుణం ఎంత తీసుకున్నారు, వ్యాపారం ఎలా జరుగుతుంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. మార్కెట్ లో డిమాండ్ ఉన్న పరికరాలు మాత్రమే కొనుగోలు చేసి వ్యాపారం చేయాలని, పరికరాలు కొనుగోలు చేసే టైంలో నలుగురు దగ్గర ధరలను చెక్ చేసుకోవాలని అన్నారు. మన ఆదాయం ఎలా పెంచుకోవాలో ఆలోచిస్తూ వ్యాపారం చేయాలని, న్యాయబద్దంగా ఉండాలని, మన పెట్టుబడి త్వరగా సంపాదించాలని అన్నారు. ఈ తనిఖీల్లో జిల్లా కలెక్టర్ వెంట అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, తహసీల్దార్ సంపత్ కుమార్, ఎంపిడివో సురేందర్, ఎంఐవో జయరాజ్, ఎంపిఓ రవీంద్ర ప్రసాద్, ఏపీఎం వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీ భవాని దుస్థితికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం


### – ఎంపీ వద్దిరాజు రవిచంద్ర



ఖమ్మం, డిసెంబర్, 17 ( వాయిస్ టుడే ): ఖమ్మంలో బీసీ గురుకుల పాఠశాల విద్యార్థిని లక్ష్మీ భవాని ఎలుకల దాడికి గురై, సరైన వైద్యం అందక, కాలు, చేయి చచ్చుబడిపోవడానికి రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరే కారణమని రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆరోపించారు. లక్ష్మీ భవాని ఘటనపై ఆయన తీవ్రంగా స్పందించారు. ఢిల్లీ నుంచి ఘటన గురించి తెలుసుకుని, విద్యార్థిని ఆరోగ్య పరిస్థితి పై వాకబు చేశారు. ఘటనపై ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధిత విద్యార్థిని హైదరాబాద్ కు తరలించి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఏడాది కాలంగా సంక్షేమ హాస్టళ్లలో సరైన సౌకర్యాలు, మంచి ఆహారం అందక విద్యార్థులు తరచూ అనారోగ్యాల బారిన పడటం.. ఆస్పత్రుల పాలవుతున్నా ప్రభుత్వంలో చలనం రావడం లేదని విమర్శించారు. హాస్టళ్లలో వసతుల గురించి ప్రతిపక్షంగా బీఆర్ఎస్ ప్రశ్నిస్తే.. ప్రభుత్వం ప్రతిష్టకు పోయి నిరుపేద విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతోందని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి.. సంక్షేమ హాస్టళ్లలో సరైన మౌళిక సదుపాయాలు కల్పించి, నాణ్యమైన ఆహారం అందించాలని ఎంపీ రవిచంద్ర కోరారు.

## గ్రామపంచాయతీ కార్మికులను అరెస్టు చేయటం ప్రజాస్వామిక చర్య

### గోకినేపల్లి వెంకటేశ్వరరావు



ఖమ్మం, డిసెంబర్ 17 ( వాయిస్ టుడే ): గ్రామపంచాయతీ కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో, కనీస వేతనాలు చెల్లించాలని ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని డిమాండ్తో, మంగళ వారం చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని నిర్వహించడానికి హైదరాబాదు వెళుతున్నటువంటి వారిని రాష్ట్రవ్యాప్తంగా అరెస్ట్ చేయటం ప్రజాసామిక చర్యని, దీనిని ప్రజలు ప్రజాస్వామ్యవాదులు తీవ్రంగా ఖండించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. అధికారానికి రాకముందు కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేస్తామని వారికి న్యాయబద్ధమైన శాలరీలు చెల్లిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత, నిర్లక్ష్యం చేస్తూ వారి గురించి పట్టించుకోకుండా ఉండటం సరైనది కాదని ఆయన అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కార్మిక వర్గానికి సమాన పనికి సమాన వేతనాలు చెల్లించాలని, పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. తమ న్యాయమైన డిమాండ్ల కోసం కార్మిక వర్గం పోరాటాలు నిర్వహిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం పోలీసుల ద్వారా అణిచివేయాలని చూడటం సరైన విధానం కాదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక వర్గం యొక్క న్యాయమైన డిమాండ్లను పరిశీలించి పరిష్కరించడానికి పూనుకోవాలని లేని యెడల కార్మిక వర్గం పెద్ద ఎత్తున ఐక్యంగా ఉద్యమిస్తారని చెప్పి ఆయన తెలియజేశారు. గ్రామాలలో నిత్యం పరిశుభ్రంగా ఉంచేటువంటి కార్మికులకు, కనీస వేతనాలు కూడా చెల్లించకపోవడం అనేది సరికాదని ఆయన అన్నారు. అరెస్టు చేసిన కార్మికులనువెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



## రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపికైన సంధ్య

ఖమ్మం, డిసెంబర్ 17 (వాయిస్ టుడే): ఖమ్మం నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో జరుగుతున్న సీఎం కప్ ఎస్ జి టి కరాటే పోటీ లో ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలకు చెందిన ఎన్ సంధ్య మొదటి బహుమతి గెలుచుకున్నది. తదుపరి రాష్ట్రస్థాయిలో జరగబోయే పోటీలకు ఎంపీ కావడం జరిగింది. ఈ సందర్భంగా త్రివేణి పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, త్రివేణి కృష్ణవేణి విద్యా సంస్థల అధినేత యార్లగడ్డ వేంకటేశ్వర రావు, పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, పాఠశాల ప్రిన్సిపల్ పి రాజేంద్రప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ స్వప్న ముస్తఫా లు గెలుపొందిన విద్యార్థినిని అభినందించారు ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి



కామారెడ్డి వాయిస్ టుడే డిసెంబర్ 17: కామారెడ్డి జిల్లా పరిషత్ సీఈవో చంద్ర నాయక్, ఇందిరమ్మ ఇండ్ల సర్వేను మంగళవారం రాజంపేట మండలం కేంద్రం లో పరిశీలించారు. దరఖాస్తుల ఆధారంగా సర్వే సిబ్బంది చేస్తున్న ఇంటింటి సర్వేను తనిఖీ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలు ప్రత్యేక మొబైల్ యాప్ లో నమోదు చేస్తున్న తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రఘురామ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి అశోక్ పాల్గొన్నారు.

## రాజ్యాంగం పట్ల అందరు అవగాహన కలిగివుండాలి

కామారెడ్డి వాస్ టుడే డిసెంబర్ 17: భారత రాజ్యాంగం పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర నాయకులు ప్రభాకర్ అన్నారు. తిప్పాపూర్ గ్రామంలో భారత రాజ్యాంగ ప్రచార ఉద్యమ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన రాజ్యాంగ ఉత్సవాల్లో భాగంగా భారత రాజ్యాంగ ప్రచార ఉద్యమ కార్యక్రమాన్ని జనవరి 26 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# 200 సంవత్సరాల క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జిల్లా విద్యాధికారి రాము



జగిత్యాల జిల్లా: ఉపాధ్యాయులు అందె నారాయణ స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ రామన్నపేట జడ్పీహెచ్ఎస్ రూపొందించిన 200 సంవత్సరాల క్యాలెండర్ ను జిల్లా విద్యాధికారి కె. రాము ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ... ఈ క్యాలెండర్ 1900 సంవత్సరం మార్చి నుండి 2099 సంవత్సరం ఫిబ్రవరి వరకు 200 సంవత్సరాలు క్యాలెండర్ గా ఉపయోగపడుతుంది. ఈ క్యాలెండర్ ద్వారా ఆలోచన శక్తి లాజికల్ థింకింగ్ ను అభివృద్ధి చేయవచ్చని క్యాలెండర్ ద్వారా గత సంవత్సరాలు ఒకే మాదిరిగా వచ్చిన సంవత్సరాల,నెలలు భవిష్యత్తు లో వచ్చే సంవత్సరాలు నెలలు తెలుసుకునే అవకాశం ఉంది కంప్యూటర్ కంటే వేగంగా దీని ద్వారా కాల్కులేషన్స్ తెలుసుకునే అవకాశం ఉంటుంది ఇది జ్యోతిష్కులకు కూడా ఉపయోగపడుతుంది. దీని ద్వారా గణితంలో అవగాహన శక్తి పెంపొందించవచ్చని వారన్నారు. ఈ క్యాలెండర్ తయారుచేసిన నారాయణను జిల్లా విద్యాధికారి రాము అభినందించారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు యల్ల అమర్నాథ్ రెడ్డి పాల్గొన్నారు.



## మండల, గ్రామ కమిటీల నిర్మాణం బలోపేతం చేయాలి

### ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నేత విస్సంపల్లి సిద్దు మాదిగ

జంగారెడ్డిగూడెం, డిసెంబర్ 17 (వాయిస్ టుడే ప్రతినిధి): ఏలూరు జిల్లాలో అన్ని మండల గ్రామాలలో కమిటీలు నిర్మాణం బలోపేతం చేయాలని ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి రాష్ట్ర నేత విస్సంపల్లి సిద్దు మాదిగ విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా అన్ని గ్రామాలలో జెండా దిమ్మలను ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం టి నరసాపురం మండలం మక్కినవారిగూడెంలో ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ ముదగల్ల ముత్తయ్య అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. సమావేశానికి ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి రాష్ట్ర నేత బయ్యారపు రాజేశ్వర రావు మాదిగ ఎం ఎస్ పి , ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నేత పోలవరం నియోజకవర్గ పరిశీలకులు విస్సంపల్లి సిద్దు మాదిగలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సమావేశంలో సిద్ధూ మాదిగ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు గ్రామ, మండల కమిటీ ల నిర్మాణం వేగవంతంగా బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జండా దిమ్మల నిర్మాణ, జెండా ఆవిష్కరణలు త్వరగా పూర్తి చేసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణకు కొంతమంది అడ్డంకి గా తయారయ్యారని, వీరంతా అంబేద్కర్ రాజ్యాంగాన్ని విస్మరిస్తున్నారని ఆవేదన చెందారు. కులాల వారీగా అంబేద్కర్ రిజర్వేషన్లను ఏనాడో పొందుపరిచిన వాటిని కొంతమంది విస్మరించి మాట్లాడటం శోచనీయమన్నారు. ఇప్పటికైనా వారు అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలకు సహకరించాలని సిద్దు మాదిగ విజ్ఞప్తి చేశారు.సమావేశంలో రాజేశ్వరరావు మాదిగ మాట్లాడుతూ ఆగస్టు ఒకటో తేదీన సుప్రీంకోర్టు తీర్పు అనంతరం సామాజిక న్యాయం ముసుగులో కొంతమంది ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా సభలు, సమావేశాలు పెట్టి దేశంలో రాష్ట్రంలో అంబేద్కర్ ఆలోచన విధానాన్ని తుంగలో తొక్కుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ పి మండల నాయకులు పుట్టి ఈశ్వర దొర,తడికమళ్ళ ఆనందరావు, బుల్ల గంగాధర్ మాదిగ,నల్లంటి వెంకటేష్ మాదిగ, సందిపం ధర్మయ్య మాదిగ, విస్సంపల్లి దిలీప్ మాదిగ,తడికమళ్ళ ఆదినారాయణ రావు మాదిగ, గ్రామ పెద్దలు యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## గ్రామపంచాయతీ కార్మికుల అరెస్ట్ సరైంది కాదు

### కెసిఆర్ బాటలో రేవంత్ రెడ్డి సర్కార్

### సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్

చేవెళ్ల...డిసెంబర్ 17(వాయిస్ టుడే) గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ కార్యక్రమం ఇందిరా పార్కు వద్ద మహాధర్న , ధర్నా కార్యక్రమానికి వెళుతున్న గ్రామపంచాయతీ కార్మికులను పోలీసులు ముందస్తు అరెస్టు చేయడాన్ని అల్లి దేవేందర్ తీవ్రంగా ఖండించారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా కెసిఆర్ బాటలోనే నడుస్తూ ఉద్యమాలను అణచివేయాలని చూస్తున్నారని, ముందస్తు అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులకు ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని,పర్మనెంట్ చేయాలని, ఈఎస్ఐ,పీఎఫ్ సౌకర్యం ప్రమాద బీమా సౌకర్యం తదితర డిమాండ్లను ,పరిష్కారానికి చొరవ చూపాలని లేనిపక్షంలో అసెంబ్లీ ముట్టడిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు రత్నం గ్రామపంచాయతీ యూనియన్ మొయినాబాద్ మండల అధ్యక్ష కార్యదర్శులు ఆంజనేయులు గౌడ్, ఉపాధ్యక్షులు మాణిక్యం గ్రామపంచాయతీ కార్మికులు అరెస్ట్ అయిన వారిలో ఉన్నారు.

## శ్రీమద్ది ఆలయంలో పోటెత్తిన భక్తులు



జంగారెడ్డిగూడెం, డిసెంబర్ 17 (వాయిస్ టుడే ప్రతినిధి): ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలం గురవాయిగూడెం గ్రామంలో తెల్ల మద్ది చెట్టు క్రింద స్వయంభువులై వెలిసిన శ్రీ మద్ది ఆంజనేయస్వామి వారి దేవస్థానంలో మంగళవారం సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. దేవస్థానం చుట్టుపక్కల ప్రాంతాలనుంచే కాకుండా రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు తరలివచ్చారు. శ్రీ స్వామి వారి ఆలయం చుట్టూ 108 ప్రదక్షణలు చేసి, మొక్కుబడులు తీర్చుకుని, శ్రీ స్వామి వారికి అత్యంత ప్రీతీకరమైన తమలపాకులు (నాగవల్లీ దళములు)తో అష్టోత్తరం పూజలను, అన్నప్రాసనలు, వాహనం పూజలను ఆలయ అర్చకులచే నిర్వహించుకున్నారు. మద్యాహ్నం ఒంటిగంట వరకు దేవస్థానానికి వివిధ సేవల రూపేణా 1,18,100 రూపాయలు ఆదాయం లభించింది. ప్రముఖ చలన చిత్ర దర్శకుడు వంశీ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ పర్యవేక్షకులు జవాది కృష్ణ శ్రీ స్వామి చిత్రపటాన్ని బహుకరించి, ప్రసాదాలు అందజేశారు. దేవస్థానం ఉచిత అన్నదాన సత్రంలో భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. దేవస్థానానికి విచ్చేసిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలక్కుండా ఆలయ పర్యవేక్షకులు జవ్వాది కృష్ణ పర్యవేక్షణలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ సహాయ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారిణి ఆర్ వి చందన తెలిపారు.

## ఆదివాసీ గిరిజన పిల్లలకు ఆధార్ కార్డుల జారీ చేయాలి: సిపిఎం

### అలసత్వానికి బాధ్యులు ఎవరు..?

### ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొనాలి



నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి డిసెంబర్ 17: నిర్మల్ జిల్లా కేంద్రంలో వైస్సార్ కాలనీలో నివసిస్తున్న ఆదివాసీ గిరిజన కుటుంబాలు ఇతర ప్రాంతాల్లో జీవనోపాధి కోసం కూలి పనులకు వెళ్లే క్రమంలో పిల్లలకు ఇంటిదగ్గర జన్మనిచ్చారు. అవగాహనలేమి, తగిన సౌకర్యాల లేమి వల్ల ఆధార్ కార్డులు, ఇతర పత్రాలు తీయకపోవడం, అలాగే హాస్పిటల్ లకు వెళ్లకుండానే జననాలు జరగడం వలన ఈ పిల్లలకు ఆధార్ కార్డులు లభించకపోతోంది.ప్రస్తుతం, ఈ పిల్లలు విద్యనభ్యసించేందుకు స్కూల్‌లలో చేరడానికి ప్రయత్నిస్తే ఆధార్ కార్డులు లేకపోవడంతో వారు చేర్చుకునే అవకాశం లేకుండా పోతుంది.గత నాలుగు నెలల నుండి పిల్లలను వెంటబెట్టుకొని తల్లిదండ్రులు మీ సేవా కేంద్రాలు, తహసీల్దార్ కార్యాలయాలు చుట్టూ తిరుగుతూ ఉన్నారు కానీ ఇప్పటికీ వారు తమ సమస్యకు పరిష్కారం పొందలేకపోతున్నారు.ఈ నేపథ్యంలో, సిపిఎం నిర్మల్ జిల్లా కమిటీ,జిల్లా అధికారులకు విజ్ఞప్తి చేస్తూ, ఆదివాసీ పిల్లలకు తక్షణమే ఆధార్ కార్డులు జారీ చేయాల్సిందిగా డిమాండ్ చేస్తోంది. ఈ సమస్యకు ప్రత్యేకంగా విచారణ జరిపి, పత్రాలు లేకున్నా తల్లిదండ్రుల జన్మదిన ధృవీకరణతో పత్రాలు ఆధార్ కార్డులు అందించే ప్రక్రియ చేపట్టాలి.సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు తొడసం శంబు, పార్టీ నాయకులు పంద్రం ఆనంద్ రావు, ఉయిక భీమ్ రావు, సుజాత లు ఈ సమస్యపై , జిల్లా అధికారుల ముందు ఉంచుతున్నారు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోని పరిష్కారం చెయ్యాలి అని లేనిచో సిపిఎం పార్టీ నిరసన కార్యక్రమాలు చేపట్టడం అనివార్యం అవుతుందని సిపిఎం జిల్లా కమిటీ ఆవేదన వ్యక్తం చేశారు.

## జడ్చర్ల రెవెన్యూ డివిజన్‌గా కొల్లూరు మండలంగా ఏర్పాటు చేయాలని

### ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా డిసెంబర్ 17 : జడ్చర్ల, జడ్చర్ల కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ను ఏర్పాటు చేయాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. గత ఎమ్మెల్యే జడ్చర్లను రెవెన్యూ డివిజన్ గా చేస్తామని ప్రతిసారి ఎన్నికల్లో హామీ ఇచ్చి ఎన్నికల తర్వాత తన హామీ నిలబెట్టుకోలేదని విమర్శించారు. రాష్ట్రంలో కొత్త రెవెన్యూ డివిజన్లు, కొత్త మండలాల ఏర్పాటుపై మంగళవారం అసెంబ్లీలో జరిగిన చర్చలో అనిరుధ్ రెడ్డి కూడా మాట్లాడారు. జడ్చర్ల రెవెన్యూ డివిజన్ చేయాలని స్థానిక ప్రజలు ఎప్పటి నుంచో ఆందోళనలు, నిరసనలు చేస్తున్నారని చెప్పారు. గత లో ఉన్న ఎమ్మెల్యే కూడా జడ్చర్లను రెవెన్యూ డివిజన్ గా చేయిస్తామని హామీ ఇచ్చినా మాట నిలుపుకోలేదన్నారు. తెలంగాణా రాష్ట్రంలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న మోస్ట్ హ్యాపెనింగ్ ప్లేస్ జడ్చర్ల అని పేర్కొన్నారు. రెవెన్యూ డివిజన్ గా చేయడానికి జడ్చర్లకు అన్ని అర్హతలు ఉన్నాయన్నారు. జడ్చర్ల రెవెన్యూ డివిజన్ తో పాటుగా కొల్లూరును కొత్త మండలంగా చేయాలని అనిరుధ్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. దీనిపై రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమాధానమిస్తూ, గత ప్రభుత్వ హయాంలో కొత్తగా ఏర్పాటు చేసిన రెవెన్యూ డివిజన్లు, మండలాల్లో ఇప్పటి వరకూ అవసరమైన సిబ్బంది సౌకర్యాలను ఏర్పాటు చేయలేదని తెలిపారు. అయితే శాసనసభ్యులు కోరిన రెవెన్యూ డివిజన్లు, మండలాలు ఏర్పాటు విషయంగా అధికారుల నుంచి నివేదికలు తెప్పించుకొని, వాటిని ఏర్పాటు చేయడానికి ఫీజుబులిటీ ఉన్న పక్షంలో ఎలాంటి భేషజాలకు పోకుండా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.



## సందెపు రాళ్ళ పోటీల్లో విజేతలకు బహుమతుల పంపిణీ

మక్తల్ డిసెంబర్ 17 వైస్ టుడే ప్రతినిధి: మక్తల్ పడమటి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని సోమవారం నిర్వహించిన సందెపురాళ్ల పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులను పంపిణీ చేశారు. కీర్తిశేషులు ఆడెం లక్ష్మన్న కుమారుడు ఆడేం గోపి (సాయి గణేష్ మొబైల్స్) దాతలుగా మొదటి బహుమతి 8తులాల వెండిని విజేతగా నిలిచిన గుడెబల్లూర్ సూరి(116 కేజీలు) అందించగా, రెండవ బహుమతి కింద 5తులాల వెండి ని కున్ని నర్సింహ (111కేజీలు) , మూడో బహుమతి కింద 2 తులాల వెండిని పంచదేవ్ పాడ్ నగేశ్ (105 కేజీలు)లకు అందించారు. అనంతరం పోటీల్లో విజేతలుగానిలిచిన వారికి శాలువా కప్పి సత్కరించారు . కార్యక్రమంలో ఈవో శ్యాంసుందర్ ఆచారి, ఆలయ ప్రధాన ధర్మకర్త ప్రాణేశా చారి, అరవింద చారి, సిబ్బంది శ్రీనివాస్, నేతలు అశోక్ గౌడ్, వాకిటి రమేశ్, తదితరులు పాల్గొన్నారు.




## జగిత్యాల ప్రభుత్వ గర్ల్స్ హైస్కూల్ విద్యార్థికి కిక్ బాక్సింగ్ లో గోల్డ్ మెడల్

జగిత్యాల జిల్లా కిక్ బాక్సింగ్ అసోసియేషన్ నిర్వహించిన అండర్ 17 బాలుర కిక్ బాక్సింగ్ పోటీల్లో జగిత్యాల పట్టణం గర్ల్స్ హైస్కూల్లో పదవ తరగతి చదువుతున్న యు.అభిలాష్ ప్రథమ స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్స్ సాధించినట్లు పాఠశాల పీడి రాధిక తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాలలో విద్యార్థిని ఉపాధ్యాయ బృందం అభినందించి ధ్రువపత్రాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ...మరింతగా క్రీడల్లో రాణించి మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఏ రామానుజన్ జి జయ ఉపాధ్యాయ సంఘం నాయకుడు బోనగిరి దేవయ్య రజాక్ కమలాకర్ రెడ్డి.రాజేందర్.సత్యనారాయణ.. తదితరులు పాల్గొన్నారు

# ఆకాంక్షిత జిల్లా అభివృద్ధి లక్ష్యసాధనకు బ్యాంకర్లు సహకరించాలి

### డాక్టర్ ఏం పి తంగిరాల

### అడిషనల్ సెక్రటరీ డి ఎఫ్ ఎస్, జి ఓ ఐ.




భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే డిసెంబర్ 17: జిల్లా లో వివిధ ఆర్థిక మద్దతు పథకాల లక్ష్య సాధనకు రుణాల అందించడంలో అన్ని బ్యాంకులు సహకరించాలని డాక్టర్ ఏం పి తంగిరాల అడిషనల్ సెక్రటరీ డి ఎఫ్ ఎస్, జి ఓ ఐ అన్నారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో నీతి అయోగ్ ఆకాంక్షిత జిల్లా కార్యక్రమం లో భాగంగా ప్రభుత్వ ప్రైవేటు బ్యాంకు అధికారులు జిల్లాలోని వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాట్టీలతో కలిసి నిర్వహించారు. సమీక్ష సమావేశంలో భాగంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆకాంక్షిత జిల్లా అభివృద్ధిలోభాగంగా విద్య, వైద్య ఆరోగ్యశాఖ, సంవర్ధక శాఖ, గ్రామీణాభివృద్ధి సంస్థ, వ్యవసాయ శాఖ తదితర శాఖలలో జిల్లాలో చేపడుతున్న అన్ని కార్యక్రమాలను శాఖల వారీగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కేంద్ర సభ్యులకు వివరించారు. జిల్లాలో నీటి కుంటలు, కెనాల్ బండ్ ప్లాంటేషన్, మునగ సాగు మట్టితో ఇటుకల తయారీ వంటి కార్యక్రమాల గురించి కలెక్టర్ సభ్యులకు వివరించారు. ఎస్ ఐ డి బి ఐ బ్యాంకు వారు ఎం ఎస్ ఎం ఈ లకు కంపారిజన్ బయో గ్యాస్ ప్లాంట్ కోసం కెనరా బ్యాంక్, తేనెటీగల పెంపకం, డ్రాగన్ ఫ్రూట్ సాగు, జీడి పంట వంటి పంటల విస్తరణ, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, చిన్న తరహా పరిశ్రమలు, కమ్యూనిటీ పశువుల షెడ్లు తదితర అభివృద్ధి పనులు చేపట్టడానికి సహాయ సహకారం అందించాలని అడిషనల్ సెక్రటరీ, డీఎఫ్ఓ వారిని కోరారు. ఆకాంక్షిత క్రమంలో భాగంగా ఏఎంసీ రిజిస్ట్రేషన్, ఆసుపత్రులలో డెలివరీ, ఇప్పుడే పుట్టిన శిశువులకు తల్లిపాలు తాగించడం వంటి తదితర అంశాలలో పురోగతిపై అడిషనల్ సెక్రటరీ అధికారులను అభినందించారు. అనంతరం డాక్టర్ ఏం పి తంగిరాల అడిషనల్ సెక్రటరీ డి ఎఫ్ ఎస్, జి ఓ ఐ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, పీఎం జనరల్ యోజన ముద్ర రుణాలు మంజూరు చేయాలన్నారు.జిల్లాలో ముద్ర లోన్ మంజూరు ఎందుకు తక్కువగా బ్యాంక్ అధికారులను అడిగారు.ఆర్థిక మద్దతు పథకాలకు సంబంధించి 100% లక్ష్యసాధనకు బ్యాంకర్లు ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఆకాంక్షిత జిల్లా అభివృద్ధిలో భాగంగా జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, నిన్న తరహా పరిశ్రమలు స్థాపించాలని అన్నారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకంలో భాగంగా జిల్లాలో ప్రధానమంత్రి సురక్ష యోజన, అటల్ పెన్షన్ యోజన, పిఎం జనధన్ యోజన పథకాలను పంచాయతీ సెక్రటరీలు అత్యధిక లక్ష సాధన చేసిన పదిమందికి జనవరి 26 రిపబ్లిక్ డే రోజున సన్మానం మరియు ప్రశంసా పత్రాలు అందజేపడతాయి అని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సిపిఓ సంజీవరావు, లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ రెడ్డి, అన్ని బ్యాంకుల అధికారులు, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## జమిలీ ఎన్నికల బిల్లు చారిత్రాత్మక ఆవశ్యకత

తొర్రూరు, డిసెంబర్ 17 వాయిస్ టుడే : ఒకే దేశం .. ఒకే ఎన్నికల (జమిలీ ) బిల్లు చారిత్రాత్మక ఆవశ్యకత అని బీజేపీ జిల్లా కార్యదర్శి మోడపల్లి సోమన్న తెలిపారు. మంగళవారం తొర్రూరు పట్టణంలో బీజేపీ సంస్థాగత పర్వంలో భాగంగా సభ్యత్వ నమోదు,బూత్ కమిటీ వెరిఫికేషన్ , సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జమిలీ ఎన్నికల బిల్లు కు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపి పార్లమెంటు కు పంపడం చారిత్రాత్మక నిర్ణయం అని తెలిపారు.ఆటంకాలు లేని పాలనా వ్యవహారాలు,ప్రజా సంక్షేమం ధృష్ట్యా ప్రధాని నరేంద్ర మోడీ గారు మరోసారి సాహసోపేతమైన నిర్ణయం ఈ ఒకే ధేశం -ఒకే ఎన్నికలు అని తెలిపారు.జమిలీ ఎన్నికలు నిర్వహించడం వల్ల ప్రజా ధనం సద్వినియోగం తో పాటు సుపరిపాలన కు మార్గం సుగమం అవుతుంది అని తెలిపారు.పార్లమెంట్ లో జమిలీ బిల్లు ఆమోదం పొందుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు.ఈసమీక్షా సమావేశం లో బీజేపీ తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్,బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కాగు నవీన్, అర్బన్ మండల ప్రధాన కార్యదర్శి పైండ్ల రాజేష్,బీజేవైఎం అర్బన్ అధ్యక్షుడు శీలం శ్రీనాథ్,సోషల్ మీడియా కన్వీనర్ కుమ్మరికుంట్ల శివ,శక్తి కేంద్రం ఇంచార్జ్ పప్పుశెట్టి సంతోష్ పాల్గొన్నారు.

## పద్మశాలీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా మిట్టకోల సత్యనారాయణ



దంతాలపల్లి, డిసెంబర్ 17(వాయిస్ టుడే):- మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం కుమ్మరికుంట్ల గ్రామానికి చెందిన మిట్టకోల సత్యనారాయణ ను తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. రాష్ట్ర అధ్యక్షుడు వల్లకాటి రాజ్ కుమార్ మంగళవారం హైదరాబాదులోని హరిహర క్షేత్రంలో రాష్ట్ర ఉపాధ్యక్షునిగా ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా ఎన్నికైన మిట్టకోల సత్యనారాయణ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షులు వేముల వెంకన్న గారికి రాష్ట్ర అధ్యక్షులకు వల్లకాటి రాజ్ కుమార్ గారికి దంతాలపల్లి మండల పద్మశాలి కుల బాంధవులకు పేరుపేరున ధన్యవాదాలు. పద్మశాలి సంఘాల సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తానని , పద్మశాలిల అభివృద్ధికి కృషి చేస్తాననితెలిపారు. కార్యక్రమంలో అంకం సోమేశ్వర్, కొండవత్తిని జగదీశ్వర్, పద్మశాలియులు పాల్గొన్నారు.

## అదనపు డీసీపీ సంజీవ్ కు డీసీపీగా పదోన్నతి



హన్మకొండ ( వాయిస్ టుడే ) డిసెంబర్ 17: వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో లో అర్మూడ్ రిజ్వడ్ విభాగం అదనపు డీసీపీ గా విధులు నిర్వహిస్తున్న పి. సంజీవ్ కు పదోన్నతి పై సైబరాబాద్ కమిషనరేట్ అర్మూడ్ రిజ్వడ్ విభాగం డీసీపీగా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన డీసీపీ సంజీవ్ వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ను మర్యాదపూర్వకంగా కలుసుకొని అయన కు మొక్కను అందజేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ సంజీవ్ కు అభినందనలు తెలియజేసారు. పదోన్నతులతో పాటు బాధ్యతలు పెరుగుతాయని, అప్పగించిన పనులను సమర్ధవంతంగా నిర్వహించే అధికారులు విధుల్లో రాణిస్తారని పోలీస్ కమిషనర్ తెలిపారు.

## సిఎం కప్ 2024 క్రీడలను ప్రారంభించిన కుడా చైర్మన్



హనుమకొండ, వాయిస్ టుడే: జిల్లా కేంద్రంలోని జేఎన్ఎస్ స్టేడియంలో హనుమకొండ జిల్లా స్థాయి సిఎం కప్ 2024 క్రీడా పోటీలను వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మరియు నగర మేయర్ గుండు సుధారాణి కలిసి ప్రారంభించారు. దాదాపుగా 300 మంది విద్యార్థులు క్రీడా పోటీలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా కుడా ఛైర్మన్ మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహించటానికి రాష్ట్ర ప్రభుత్వం సిఎం కప్ క్రీడా పోటీలను నిర్వహిస్తోందని, పోటీల్లో విద్యార్థులు ప్రతిభ చాటాలని కోరారు. జిల్లా క్రీడాకారులు రాష్ట్ర స్థాయి సిఎం కప్ పోటీల్లో ప్రతిభ చాటి, విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ డిఎస్ఓ అశోక్, సిపి అంబర్ కిశోర్ జా, కలెక్టర్ సత్య శారదా దేవి, అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి, కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, గ్రంధాలయ ఛైర్మన్ అజీజ్ ఖాన్, కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు వరద రాజేశ్వర్ రావు, బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.



## సమగ్ర శిక్షణ కాంట్రాక్టు ఉద్యోగులకు సంఘీభావం

కరీంనగర్ డిసెంబర్ 17(వాయిస్ టుడే)సమగ్ర శిక్షణ కాంట్రాక్టు పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని గత ఏడు రోజుల నుండి కరీంనగర్ కలెక్టరేట్ ముందు నిరవధిక సమ్మె చేస్తున్న సర్వశిక్షా అభియాన్ ఉద్యోగులకు సోమవారం కరీంనగర్ ఎమ్మెల్సీ టీచర్ అభ్యర్థి పోలు సత్యనారాయణ ఆర్థిక, సామాజిక మరియు మానసిక సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా స్థాయి, స్కూల్, కాంప్లెక్స్ స్థాయి, పాఠశాల స్థాయి, కేజీబీవీ మరియు యుఆర్ఎస్ లలో దాదాపు 18 సంవత్సరాల నుండి 19600 మంది రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్నారని, వీరు అనేక విధాలుగా విద్యాశాఖలో కీలకంగా పనిచేస్తున్న కాంగ్రేస్ ప్రభుత్వం వీరిని విస్మరించిందని దుయ్యబట్టారు. తక్షణం వీరిని వెంటనే రెగ్యులర్ చేయడంతో పాటు భీమా, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

# లగచర్ల రైతులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలి

### అన్నం పెట్టే రైతన్నలను అరెస్టు చేయడం సిగ్గుచేటు

### రైతులను జైలులో ఉంచడం కాంగ్రెస్ రాక్షస పాలనకు నిదర్శనం

### - మాజీ ఛీఫ్ విప్ వినయ్ భాస్కర్

హనుమకొండ జిల్లా, వాయిస్ టుడే: లగచర్ల రైతులపై ప్రభుత్వం అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలని మాజీ చీఫ్ విప్, హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ఆదేశాల మేరకు మంగళవారం దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో లగచర్ల రైతులపై అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలని నిరసన తెలియజేశారు. లగచర్ల రైతులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి.. జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, అమానవీయ, అణిచివేత విధానాలకు నిరసనగా రైతన్నలపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేసి వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా హనుమకొండలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినయ్ భాస్కర్ వినతి పత్రం సమర్పించారు.



అనంతరం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ రైతు వ్యతిరేకి కాంగ్రెస్ దేశానికి అన్నం పెట్టే రైతన్నలను అరెస్టు చేయడం సిగ్గుచేటు అని మండిపడ్డారు. రైతులను నట్టేట ముంచుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు బంద్ చేశారన్నారు. సగం మంది కూడా రుణమాఫీ చేయకుండానే రుణమాఫీ పూర్తయిందని, వరి ధాన్యానికి బోనస్ బోగస్ అయిందని, సాగు సాయానికి ఎగనామం పెట్టేశారని విమర్శించారు. ఫార్మాసిటీ పేరుతో రైతుల భూములు లాక్కునే ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. మా భూములు ఇవ్వబోమన్న రైతులను అరెస్టు చేయడం, రైతులకు బేడీలు వేయడం అమానుషం అన్నారు. 35 రోజులుగా రైతులను జైలులో ఉంచడం కాంగ్రెస్ రాక్షస పాలనకు నిదర్శనం అని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల భూములను గుంజుకోవాలని.. లాక్కోవాలని చూస్తోందని తెలిపారు. కేసీఆర్ హయాంలో రైతు సంక్షేమానికి పెద్ద పీట వేయడం జరిగిందని, కేవలం రైతుబంధు ద్వారానే దాదాపు 80000 కోట్లు రైతుల అకౌంట్లోకి నేరుగా వేయడం జరిగిందని, రైతు రుణమాఫీ చేయడం, రైతు కొనుగోళ్ళను రైతుల కల్లాల వద్దనే ఏర్పాటు చేయడం జరిగిందని వినయ్ భాస్కర్ తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో వ్యవసాయ అధికారులను నియమించడం, ఎరువులు మందులు, అందుబాటులో ఉండే చూడడం... నకిలీ విత్తనాల నివారణ చర్యలు చేపట్టడం జరిగింది రైతుకు సాగునీరు అందించేందుకు కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి, అంటే అనేక ప్రాజెక్టులను కట్టి రైతులకు రెండు పంటలకు నీరు అందించడం జరిగిందని, రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ను అందించడం జరిగిందని, తెలంగాణ ఏర్పడే నాటికి అరవై లక్షల క్వింటాళ్లు ఉన్న వరి ధాన్యం దిగుమతిని మూడు కోట్ల క్వింటాళ్లకు పెంచి అన్నపూర్ణగా మార్చడం జరిగిందని, బీఆర్ఎస్ హయాంలో వ్యవసాయం పండుగ అయిందని.. నేడు కాంగ్రెస్ హయాంలో దండగవుతుంది వినయ్ భాస్కర్ తెలియజేశారు.



## కిరాణా దుకాణాలపై టాస్క్ ఫోర్స్, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో తనిఖీలు

భీమదేవరపల్లి, వాయిస్ టుడే డిసెంబర్ 17 : భీమదేవరపల్లి మండలం, ముల్కనూర్ గ్రామంలో నిషేధిత పొగాకు ఉత్పత్తి గుట్కాలను విక్రయిస్తున్న కిరాణా దుకాణాలపై టాస్క్ ఫోర్స్, స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సాయిబాబు, పోలీసు సిబ్బంది ఆధ్వర్యంలో మంగళవారం సోదాలు నిర్వహించారు. ఈ క్రమంలో ములకనూరు పట్టణానికి చెందిన (బీ.వీ.డీ) కిరాణా షాపు యజమాని బల్లు రమేష్ కిరాణా షాపులో 42,800 రూపాయల విలువ గల పొగాకు, గుట్కా ఉత్పత్తులను స్వాధీనం చేసుకున్నారు. అలాగే ఇదే గ్రామానికి చెందిన తిరుమల కిరాణం యజమాని శనిగరపు వేణు కిరాణా షాపులో 33,500 రూపాయల విలువ గల పొగాకు, గుట్కా ఉత్పత్తులు స్వాధీనం చేసుకున్నారు. వీరిద్దరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.ఇకపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిషేధించబడిన పొగకు ఉత్పత్తులను అమ్మకాలు, కొనుగోలు చేసిన వారిపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకుంటామని, మండలంలో నిషేధిత పొగకు ఉత్పత్తులను ఎవరైనా చేసినచో తమకు సమాచారం అందించవలసిందిగా ముల్కనూర్ ఎస్సై సాయిబాబు తెలిపారు.

## రిటైర్డ్ పోలీస్ అధికారులు నిర్వహించిన పెన్షనర్స్ డేలో పాల్గొన్న కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ ఐపీఎస్



కరీంనగర్ డిసెంబర్ 17(వాయిస్ టుడే)కరీంనగర్ విద్యానగర్ లోని ఓ ఫంక్షన్ హాలు నందు మంగళవారం నాడు రిటైర్డ్ పోలీస్ అధికారులు నిర్వహించిన పెన్షనర్స్ డే కార్యక్రమానికి కరీంనగర్ పోలీస్ కమీషనర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పోలీస్ కమీషనర్ తో పాటు ప్రొబేషనరీ ఐపీఎస్ యాదవ్ వసుంధర ఫౌరెబి పాల్గొన్నారు.కార్యక్రమానికి విచ్చేసిన అతిధులకు పూల మొక్కలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులంతా దాదాపు 35 నుండి 40 సంవత్సరాల పాటు పోలీస్ శాఖలో సేవలందిచారన్నారు. వారి సేవలు ఎంతో గొప్పవన్నారు. ఎన్నో సంఘ విద్రోహ శక్తులకు ఎదురొడ్డి పోరాడటం వల్లే ఈ రోజు శాంతి భద్రతలు అదుపులో ఉన్నాయన్నారు. కొంతమంది అధికారులైతే విధినిర్వహణలో ప్రాణాలను సైతం కోల్పోయారన్నారు. వారి సేవలు ఎప్పటికీ చిరస్మరణీయం అన్నారు. ఇటీవల మరణించిన రిటైర్డ్ అధికారుల కొరకు రెండు నిమిషాల మౌనం పాటించారు. రిటైర్డ్ పోలీస్ అధికారుల అసోసియేషన్ లో చేరి 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న 40 మంది అధికారులను పోలీస్ కమీషనర్ పూల మాల వేసి శాలువాతో సత్కరించారు. నూతనంగా పోలీస్ శాఖలో చేరిన అధికారులకు రిటైర్డ్ పోలీస్ అధికారుల సేవలు ఆదర్శమన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే పోలీస్ కమీషనర్ దృష్టికి తీసుకురావాలన్నారు. వెంటనే వాటిని పరిష్కరించే దిశగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో కరీంనగర్ టౌన్ ఏసీపీ గోపతి నరేందర్ , టూ టౌన్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్, రిటైర్డ్ అధికారుల అసోసియేషన్ ప్రెసిడెంట్ హరిప్రసాద్ , రాష్ట్ర అధ్యక్షులు రాజమౌళి , ముంతుజా , మల్లయ్య , లింగయ్య ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# నెలవారీ కమీషనరేట్ స్థాయి నేర సమీక్ష సమావేశం ఏర్పాటు

### పలు కీలక అంశాలపై సమీక్ష చేసిన కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్

కరీంనగర్ డిసెంబర్ 17(వాయిస్ టుడే)కరీంనగర్ కమీషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలునందు మంగళవారంనాడు కమీషనరేటులోని అన్ని విభాగాల అధికారులు పోలీస్ స్టేషన్ ల ఎస్.హెచ్.ఓ. లతో కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపిఎస్ నేరసమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ అధికారులందరికీ పలు కీలక సూచనలు చేసారు.ముఖ్యంగా అధికారులంతా విసిబిల్ పోలీసింగ్ ప్రాముఖ్యత పెంచాలన్నారు. గ్రామాలు, వార్డుల సందర్శించి ప్రజలతో సమావేశమయ్యే సందర్భంలో స్థానికంగా వుండే అక్రమ కార్యకలాపాలపై ఆరాతీయాలన్నారు. పోలీస్ చర్యలు క్షేత్రస్థాయిలో ఫలితాలనిచ్చే విధంగా ఉండాలని సూచించారు. స్థానిక ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండాలని, శాంతి భద్రతల సమస్య తలెత్తితే వెంటనే సమాచారం అందేలా చూసుకోవాలన్నారు. సంబంధిత ప్రాంతాల్లో శాంతి భద్రతల సమస్యలు ఉన్నట్లయితే వాటిని అరికట్టేందుకు చర్యలు చేపట్టాలన్నారు. కమీషనరేట్ వ్యాప్తంగా నైట్ పెట్రోలింగ్ విధులను మరింత పటిష్టంగా మెరుగు పరిచామన్నారు. నైట్ పెట్రోలింగ్ లో భాగంగా నైట్ డ్యూటీ ఆఫీసర్, నైట్ రౌండ్ ఆఫీసర్, నైట్ పెట్రోలింగ్ ఆఫీసర్, నైట్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులను నియమించి పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామన్నారు.



డయల్ 100 ద్వారా వచ్చే ప్రతీ ఫిర్యాదులను వాస్తవంగా క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఏదైనా శాంతిభద్రతల సమస్య తలెత్తిన వెంటనే స్పదించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసు స్టేషన్ పరిధిలోని ఫిర్యాదులు ఎక్కువగా అందే ప్రాంతాలపై దృష్టి పెంచాలన్నారు. రౌడీషీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. సమాజంలో పదే పదే శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారితో పాటు , ప్రజలను మోసం చేసే వారి పై ఖచ్చితంగా షీట్లను తెరవాలన్నారు. ఇటీవల అక్రమ గంజాయి రవాణా వాడకం పెరిగిపోతున్నందున దానిని అరికట్టేందుకు ఇప్పటికే ప్రత్యేకంగా కమిషనరేట్ స్థాయిలో నార్కోటిక్ కంట్రోల్ సెల్ ఏర్పాటు చేశామని దాని సహాయంతో క్షేత్రస్థాయిలో దృష్టి కనబరచి ఎన్.డి.పి.ఎస్. యాక్ట్ ద్వారా కేసులు నమోదు చేయాలన్నారు. గంజాయి పట్టుపడిన సమయంలో వారిపై నమోదు చేసిన కేసు వీగిపోకుండా, నిందితుడికి శిక్ష పడేవిధంగా టి.జి.నాబ్. వారు జారీచేసిన నియమాలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. సైబర్ నేరాలు కూడా పెరిగిపోతున్నందున వాటి నియంత్రణ అడ్డుకట్ట వేసేందుకు పోలీస్ స్టేషన్ల వారీగా సైబర్ వారియర్ లను నియమించామని, సంబంధిత పోలీస్ స్టేషన్లో సైబర్ నేరం జరిగిందని తెలిసిన వెంటనే వారు స్పందించి, బాధితులకు సహకరించి 1930 కి , ఎన్.సి.ఆర్.బి పోర్టల్ కి సమాచారం అందించి అకనాలెడ్జ్ ని పొందాలని, దాని ఆధారంగా పోగొట్టుకున్న సొత్తును తిరిగి తెప్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. నేరం జరిగిన మొదటి గంట సమయాన్ని గోల్డెన్ అవర్ అంటామని, ఆ సమయంలో వెంటనే అప్రమత్తమై ఫిర్యాదు చేయడం ద్వారా కోల్పోయిన సొత్తును పొందే అవకాశాలు ఎక్కువగా వుంటాయని తెలిపారు. కమిషనరేట్ స్థాయిలో సైబర్ నేరాలను అరికట్టేందుకు సైబర్ క్రైమ్ కంట్రోల్ సెల్ ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యాలయం ఎప్పటికప్పుడు కమిషనరేట్ స్థాయిలో జరిగే నేరాలు అడ్డుకట్టవేసేందుకు పనిచేస్తుందన్నారు. డివిజన్ ల వారిగా రోడ్డు ప్రమాదాల పై సమీక్ష చేసారు. ఒకే చోట పలు ప్రమాదాలు జరిగిన చోటును హాట్ స్పాట్ గా గుర్తించి, వాటికీ గల కారణాలను తెలుసుకుని అవసరమైతే ఇతర శాఖల సమన్వయం తో సమస్య పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలన్నారు. కమీషనరేట్ వ్యాప్తంగా పోలీస్ స్టేషన్ ల వారీగా చాలా కాలంగా పెండింగ్ లో వున్న కేసుల వివరాలు , అందుకు గల కారణాలను తెలుసుకున్నారు. త్వరితగతిన కేసుల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అలాగే పెండింగ్ వారెంట్లను ముఖ్యంగా భౌతిక నేరాలకు సంబందించిన వాటిని పూర్తిగా అమలయ్యేలా చూడాలన్నారు. అక్రమ ఇసుక రవాణా , పి డి ఎస్ బియ్యం , పేకాట స్థావరాలు గుర్తించుట ఆడేవారిని పట్టుకోవడం మొదలగు వాటిపై ఉక్కు పాదం మోపాలన్నారు. పట్టుబడిన వారిపై సంబంధిత కేసులు నమోదు చేయటమే గాక, వీలైనంత తొందరగా ఛార్జ్ షీట్లు సైతం దాఖలు చేసి నిందితులకు శిక్ష పడేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొబేషనరీ ఐపిఎస్ యాదవ్ వసుంధర ఫౌరెబి, అడిషనల్ డీసీపీ ఏ లక్ష్మి నారాయణ తో పాటుగా ఏసీపీ లు శ్రీనివాస్, నరేందర్, వెంకటరమణ, శ్రీనివాస్ జి , విజయ్ కుమార్, వేణుగోపాల్ , కాశయ్య, మాధవి లతో పాటుగా సర్కిల్ ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు, ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి బిఆర్ఎస్ నాయకులు వినతిపత్రం

కరీంనగర్ డిసెంబర్ 17(వాయిస్ టుడే)బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు లఘు చెర్ల రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వం తీరును నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనబాట పట్టాయి. కరీంనగర్ నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చల్ల హరిశంకర్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జివి రామక్రిష్ణ రావు ముఖ్యఅతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళు లు అర్పించారు. అనంతరం లగుచర్ల రైతుల పై కేసులు ఎత్తివేసి వెంటనే విడుదల చేయాలంటూ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. భారత రాజ్యాంగం పై ప్రమాణం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అడుగడుగునా రాజ్యాంగాన్ని కాలరాస్తోందన్నారు. జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు జివి.రామకృష్ణ రావు మాట్లాడుతూ దళిత గిరిజనులు రాజ్యాంగ వ్యతిరేక చర్యల వల్ల తీవ్రంగా అణిచివేతకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేద దళిత గిరిజన రైతులు తరతరాలుగా సాగు చేసుకుంటున్న భూములను బలవంతంగా లాక్కొని వారిని రోడ్డున పడేసే కుట్ర చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. ముఖ్యమంత్రి నియోజకవర్గం కొడంగల్ లోని అగచర్లలో పేద రైతన్నల భూములను బలవంతంగా లాక్కునేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని ఆరోపించారు. ఓసారి ఫార్మా విలేజ్ అని, మరోసారి ఇండస్ట్రియల్ కారిడార్ అని, మాయమాటలతో రైతన్నల భూములను లాక్కొని అదానికి, తన అల్లుడికి అప్పచెప్పేందుకు కుట్రలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ భూములను ఇవ్వమని తమ జీవనాధారాన్ని లాక్కోవద్దని ప్రభుత్వానికి పది నెలలుగా విజ్ఞప్తి చేసినపట్టించుకోకుండా నిరంకుశంగా, పాసవికంగా పేద రైతన్నల పైన కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను



మీ దృష్టికి తీసుకువస్తున్నాము. కొడంగల్ నియోజకవర్గం తన జాగీరుగా భావిస్తూ.. తన సోదరులతో పేద బడుగు బలహీన దళిత గిరిజన రైతుల పైన చేస్తున్న అరాచకాలను, అణచివేతను, ముఖ్యమంత్రి రేమంత్ రెడ్డి సోదరుల ఆదేశాల మేరకు పోలీసులు చేసిన థర్డ్ డిగ్రీ టార్చర్ ను మీ దృష్టికి తీసుకు వస్తున్నాం అక్రమ కేసులు పెట్టి అన్యాయంగా రైతన్నలను జైలులో పెట్టి, రైతన్న చేతులకు బేడీలు వేసిన రాజ్యాంగ వ్యతిరేక చర్యలను, పోలీసుల అణిచివేతను వేధింపుల నుండి వారిని కాపాడాలని మీకు నిర్ణప్తి చేస్తున్నాము, అగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, అమానవీయ. అణిచివేత విధానాలకు నిరసనగా... రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని, రైతన్నల కుటుంబాలను వేధించడం హింసించడం ఆపివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి సద్బుద్ధిని ప్రసాదించాలని, ప్రభుత్వానికి జ్ఞానోదయం కలిగించాలని రాజ్యాంగ నిర్మాత అయిన మీకు విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు బండారి వేణు కంసాల శ్రీనివాస్ గందె మాధవి మహేష్ జంగిలి సాగర్ దిండిగాల మహేష్ కరీంనగర్ రూరల్ మండల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల శ్యాంసుందర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ నగర బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు దీకొండ కుల్దీప్ వర్మ నగర బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు షౌకత్ బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ యూత్ కార్యదర్శి గంగాధర చందు బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ డివిజన్ ఇన్చార్జులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## కేజీబీవీ విద్యార్థినుల సృజన అద్భుతం

### కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ డిసెంబర్ 17(వాయిస్ టుడే)కేజీబీవీ విద్యార్థినుల సృజనాత్మకత అద్భుతమని.. వారు తయారు చేసిన వస్తువులు ఆకట్టుకుంటున్నాయని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. కలెక్టరేట్ లో ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ లో శిక్షణ పొందిన కేజీబీవీ విద్యార్థినులు తయారు చేసిన వస్తువులతో క్రిస్మస్ కార్నివాల్ ఏర్పాటు చేయగా మంగళవారం కార్నివాల్ ను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు తయారు చేసిన క్రిస్మస్ ట్రీ, శాంతక్లాజ్ , డెకరేషన్ హౌస్ , టిష్యూ పేపర్లు తదితర వస్తువులను పరిశీలించి హర్షం వ్యక్తం చేశారు. వీరికి శిక్షణ ఇచ్చిన సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని శాఖలకు కార్నివాల్ ఏర్పాటు సమాచారం ఇవ్వాలని సూచించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు కుల మతాలకు అతీతంగా అన్ని రకాల పండుగలకు సంబంధించిన వస్తువులు తయారు చేసి ప్రదర్శన ఏర్పాటు చేయాలని జెండర్ ఈక్వాలిటీ కోఆర్డినేటర్ కృపారాణి కి సూచించారు. ఇందుకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. ఇప్పటికే కరీంనగర్, తిమ్మాపూర్, చొప్పదండి, చిగురుమామిడి, గంగాధర కేజీబీవీ విద్యార్థులు తయారు చేసిన వస్తువులను ప్రదర్శనలో ఉంచగా.. మంగళవారం శంకరపట్నం, మానకొండూర్ కేజీబీవీ విద్యార్థులు తయారు చేసిన వస్తువులను అందుబాటులో ఉంచారు. కలెక్టర్ ఆదేశాల మేరకు విద్యార్థినులకు ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ లో శిక్షణ ఇచ్చి ఈ కార్నివాల్ ఏర్పాటు చేసినట్లు కృపారాణి తెలిపారు. సమగ్ర శిక్ష క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి కార్నివాల్ సందర్శించి రూ.వెయ్యి విద్యార్థినులకు ప్రోత్సాహక బహుమతిగా అందించారు. పలువురు వివిధ రకాల వస్తువులను కొనుగోలు చేశారు. కార్యక్రమంలో ఆయా కేజీబీవీల ఒకేషనల్ ఇన్ స్ట్రక్టర్లు పాల్గొన్నారు.

## వలస ఆదివాసీలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది

### అడవిరామవరం గుత్తికోయ గ్రామాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే డిసెంబర్ 17: గ్రామంలో నివసిస్తున్న 35 కుటుంబాలకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి నిత్యవసర వస్తువులను పంపిణీ చేసిన పోలీసులు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు ఇల్లందు డిఎస్పి చంద్రభాను సూచనలతో గుండాల పోలీసుల ఆధ్వర్యంలో అడవిరామవరం గుత్తి కోయ గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తో పాటు అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి. సాయి మనోహర్,ఇల్లందు డిఎస్పీ చంద్రభాను లు పాల్గొన్నారు.ఆళ్లపల్లి మండలం అడవిరామవరంలో చత్తీస్గఢ్ రాష్ట్రం నుండి వలస వచ్చి కొన్నేళ్ళుగా నివాసముంటున్న ఆదివాసీలకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎస్పీ తెలియజేసారు. ఇందులో భాగంగా ముందుగా గ్రామంలో నివసించే కుటుంబాలకు వైద్య బృందంతో మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ముందుగా ఆళ్లపల్లి మీదుగా మర్కోడు చేరుకొని అక్కడ నుండి ద్విచక్ర వాహనాలపై దత్తమైన అటవీ ప్రాంతంలో నుండి అధికారులు అడవిరామవరం గ్రామానికి చేరుకోవడం జరిగింది. అక్కడికి చేరుకున్న ఎస్పీ ముందుగా గ్రామ పరిసర ప్రాంతాలను పరిశీలించారు.అనంతరం గ్రామ ప్రజలకు ప్రాణిక్ హీలింగ్ ఫౌండేషన్ గుండాల పోలీస్ వారి సహకారంతో దుప్పట్లు,సోలార్ లైట్లను మరియు నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ ప్రజలకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే వలస ఆదివాసీ ప్రజల అభివృద్ధి కోసం పోలీస్ శాఖ ఇతర శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ కృషి చేస్తుందని తెలిపారు. గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని జిల్లా యంత్రాంగం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించే దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.గ్రామంలోని యువత,పిల్లలు మంచిగా చదువుకొని మంచి ఉద్యోగాలు సాధించి మెరుగైన జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు.గ్రామంలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు ప్రవేశిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే నిషేధిత మావోయిస్టులకు ఎలాంటి సహాయ సహకారాలు అందించకూడదని సూచించారు.మావోయిస్టులు వారి స్వార్థ ప్రయోజనాల కోసం ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రభుత్వాలు చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకొని ఆదివాసి ప్రజలను కనీస సౌకర్యాలకు దూరం చేయడానికి ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో నిషేధిత మావోయిస్టులకు మనుగడ లేక మావోయిస్టు పార్టీ దిక్కుతోచని స్థితిలో పడిపోయిందని తెలియజేశారు.ఎలాంటి సమస్యలు ఉన్నా స్థానిక పోలీసు అధికారులకు తెలియజేసి వాటిని పరిష్కరించుకోవాలని గ్రామ ప్రజలకు తెలియజేశారు.అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న 120 మంది గ్రామ ప్రజలకు ఏర్పాటు చేసిన సహపంక్తి విందులో అధికారులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేసిన గుండాల సీఐ రవీందర్, టేకులపల్లి సీఐ సురేష్, ఎస్సైలు రాజమౌళి,రతీష్, శ్రీకాంత్ పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.వైద్య సేవలు అందించడానికి వచ్చిన వైద్యురాలు సంఘమిత్ర , సుదీప్ బృందానికి ప్రాణిక్ హీలింగ్ ఫౌండేషన్ సభ్యులు సొందు పాషా కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసారు.

## పెన్షనర్లను ప్రతి ఒక్కరూ గౌరవించాలి

### జిల్లా ట్రెజరీ అధికారి సీ.హెచ్. సోఫియా...



జగిత్యాల జిల్లా : జిల్లా కేంద్రంలోతెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సీనియర్ సిటీజేన్స్ కౌన్సెలింగ్ కేంద్రంలో జరిగిన జాతీయ పెన్షనర్ల దినోత్సవంలో ముఖ్యఅతిథిగా సోఫియా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి పెన్షనర్ల పితామహుడు నకారా చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. 86 మంది విశిష్ట పెన్షనర్లను పురస్కారాలతో ఘనంగా సన్మానించారు. పెన్షనర్లకు పొదుపు పథకాలపై ఐ.సి.ఐ.సి.ఎస్.బ్యాంకు మేనేజర్ రాజ్ కుమార్,సఖీ సేవలపై అడ్మిన్ లావణ్య లు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా ట్రెజరీ అధికారి సోఫియా మాట్లాడుతూ.... కనీస సదుపాయాలు లేని మారు మూల ప్రాంతాల్లో ఉద్యోగులు,పెన్షనర్లు ప్రజలకు సేవలందిస్తూ ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతం చేశారన్నారు. ప్రస్తుతం పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి,గతంలో ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి హరి ఆశోక్ కుమార్ చేస్తున్న వివిధ సామాజిక సేవలను ,సంఘ సభ్యులను అభినందించారు., జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి తమ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో రాజీ లేని పోరాడిన చేస్తున్నామన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సత్వరం స్పందించి పెన్షనర్లకు ప్రతి నెల మొదటి తేదీనే పెన్షన్లు అందించడం హర్షణీయమన్నారు.అలాగే పెండింగ్ డి.ఏ.లు విడుదల చేయాలని,పీ.ఆర్.సి.ఫిట్మెంట్ 52 శాతం ఇవ్వాలని,అన్ని కార్పోరేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత వైద్యసేవలు అందించాలని,రిటైర్మెంట్ ప్రయోజనాలు సత్వరం చెల్లించాలని,తదితర ప్రధాన డిమాండ్ల తో పాటు,కేంద్ర ప్రభుత్వం పెన్షనర్లకు ఆదాయపు పన్ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎ.టి.ఓ.మధు కుమార్, ఎస్.టి.ఓ.గణేష్,అసిస్టెంట్ రవి,జిల్లా పెన్షనర్స్ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,సహాయ అధ్యక్షుడు పి.హన్మంత రెడ్డి,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యక్షులు వి.ప్రకాష్ రావు,ఎం.డి.యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి పి.ఆశోక్ రావు, సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్,జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్, ధర్మపురి యూనిట్ అధ్యక్షుడు కండ్లే గంగాధర్,కార్యదర్శి దుబ్బేశం,మెట్ పల్లి అధ్యక్షుడు వి.ప్రభాకర్ రావు,రాయికల్ అధ్యక్షుడు వై.వేణుగోపాల్ రావు,మల్యాల అధ్యక్షుడు యాకూబ్, కార్యదర్శి వీరారెడ్డి, తొగిటి గంగాదర్, కె.సుధాకర్,, కరుణ,విజయలక్ష్మి,జిల్లాలోని వివిధ మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు.



## సర్పంచుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

కరీంనగర్ డిసెంబర్ 17(వాయిస్ టుడే)తాజా మాజీ సర్పంచ్ లకు ఇవ్వాల్సిన పెండింగ్ బిల్లులు ప్రభుత్వం వెంటనే విడుదల చేసి సర్పంచులను ఆదుకోవాలని తాజా మాజీ సర్పంచ్ జెఏసి జిల్లా అధ్యక్షుడు జోగు లక్ష్మిరాజం(సాగర్).ప్రభుత్వాన్ని కోరారు.మంగళవారం కరీంనగర్ ప్రెస్ క్లబ్ భవనంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిన్న జరిగిన అసెంబ్లీలో సర్పంచుల పెండింగ్ బిల్లులు ప్రభుత్వం విడుదల చేయాలని కోరుతూ మాట్లాడిన ఎమ్మెల్యేలు కాటిపల్లి వెంకటరమణ రెడ్డి.హరీష్ రావు.పల్ల రాజేశ్వర్ రెడ్డి.కొత్త ప్రభాకర్ రెడ్డి.కోవా లక్ష్మి.ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు మరియు పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క సర్పంచుల అందరి తరఫున కృతజ్ఞతలు తెలిపారు.సర్పంచులకు రావల్సిన బిల్లులు ఇవ్వడానికి ప్రభుత్వం తేది చెప్పాలని అన్నారు.అప్పుల పాలైన సర్పంచులు ఆత్మహత్యలు చేసుకోక ముందే బిల్లులు విడుదల చేయాలని అన్నారు. ఎస్ఎఫ్సి నిధులు రెండు సంవత్సరాల నుండి గ్రామ పంచాయతీలకు విడుదల కాకపోవడం వల్ల బ్లీచింగ్. సానిటైజర్.డీజిల్ బిల్లులు.వీధి లైట్లు కొనుగోలు చేసి ఖర్చుపెట్టిన ఒచర్ బిల్లులు సర్పంచులు తీసుకోలేదని అన్నారు.ఎంబి రికార్డు చేసిన బిల్లులతో పాటు ఒచర్ బిల్లులు కూడా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1200 వందల కోట్లు రూపాయలు బిల్లులు సర్పంచులకు రావాల్సి ఉంటుందని అన్నారు.ఎలక్షన్ ప్రచారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్పంచుల పెండింగ్ బిల్లులు ఇస్తానని హామీ ఇచ్చారు అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్న ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.కరోనా సమయంలో గ్రామాలలో కరోనా కట్టడి కోసం పని చేసి ప్రజలను కాపాడిన సర్పంచులను ఆదుకోవాలని కోరారు.బిల్లులు ఇవ్వకుండా ఆలస్యం చేస్తే పోరాటం చేస్తామని ఎమ్మెల్యేలు. మంత్రులు ఇండ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సర్పంచులు సమీకరించి పోరాటం చేస్తామని హెచ్చరించారు.వెంటనే బిల్లులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## శ్రీ కొత్తకొండ వీరభద్రస్వామి చైర్మన్ పదవికి చంద్రశేఖర్ గుప్తాకు ఇచ్చే అవకాశం?



హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం శ్రీ కొత్తకొండ వీరభద్ర స్వామి ఆలయ చైర్మన్ పదవికి భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా ఇచ్చే అవకాశం ఉన్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీలో గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కి సేవలు అందిస్తూ, మంచి పేరు ప్రతిష్టలు తెచ్చుకున్నారు. భీమదేవరపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీకి అండగా నిలిచి పార్టీ కార్యకర్తలను కాపాడుకున్నారు. కొత్తకొండ ఆలయ చైర్మన్ పదవికి ఇద్దరు, ముగ్గురు కాంగ్రెస్ నాయకులు పోటీలో ఉన్నప్పటికీ ఆలయ కమిటీ చైర్మన్గా చేసిన అనుభవం ఉన్న చంద్రశేఖర్ గుప్తానే సరైన అర్హుడు అని సీనియర్ నాయకులు తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. శ్రీ భద్రకాళి సమేత వీరభద్రుడి జాతర ప్రతి సంవత్సరం జనవరి 10 వ తేదీన రోజున మొదలై 10 రోజులపాటు బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. ఈ బ్రహ్మోత్సవాలకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి 5 లక్షలకు పైగా భక్తులు హాజరవుతారు. అయితే గత టిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పటికీ ఈ ఆలయానికి శాశ్వత కమిటీని నియమించలేదు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఆలయ చైర్మన్ పదవిని ఆలయ డైరెక్టర్లను నియమించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. కొత్తకొండ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కావడానికి మరో 15 రోజులు మాత్రమే ఉండడంతో, హుస్నాబాద్ నియోజకవర్గం లో మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి వర్గీయుల, ప్రస్తుత ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ వర్గీయుల మధ్య చర్చలు జరుగుతున్నాయి కానీ.. రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ సన్నిహితుడైన చంద్రశేఖర్ గుప్తాకు ఆలయ చైర్మన్ గా ఇచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని స్థానిక ప్రజలు అనుకుంటున్నారు.

# సత్తుపల్లిలో నేడు, రేపు సీపీఎం ఖమ్మం జిల్లా మహాసభలు




(భద్రాచలం, డిసెంబర్ 17 ) కమ్యూనిస్టు ల ఖిల్లా గా పేరొందిన ఖమ్మం జిల్లా సీపీఎం 22 వ. మహాసభలు బుధవారం సత్తుపల్లి లో ప్రారంభం కానున్నాయి. బుధ, గురు వారాల్లో రెండు రోజుల పాటు జరగనున్న మహాసభలు నిర్వహణ కు అన్నీ ఏర్పాట్లు చేశారు. సీపీఎం జాతీయ, రాష్ట్ర నాయకులు బీవీ రాఘవులు, తమ్మినేని వీరభద్రం, పోతినేని సుదర్శన్ రావు, ఎం. సాయిబాబా, బి వెంకట్ పాల్గొంటారని సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలిపారు. సీపీఎం పార్టీ కి ఖమ్మం జిల్లా చాలా బలమైన ప్రాంతం. ఈ జిల్లా లో గతం లో సీపీఎం కి నలుగురు ఎంఎల్ఏ లు, ఎంపీ లు, పెద్ద సంఖ్య లో స్థానిక సంస్థల ప్రతినిధులు ఉండేవారు. అనేక ప్రజా పోరాటాలకు ఖమ్మం కేంద్రం గా విరాజిల్లింది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల నుండి తేరుకున్న సీపీఎం పునరుత్తేజం తో ఈ ఏడాది కాలం లో ప్రజాసమస్యల పై పలు కార్యక్రమాలు నిర్వహించింది. ప్రతి మూడేండ్ల కు ఒక సారి క్రమం తప్పకుండా మహాసభలు నిర్వహించే ఏకైక పార్టీ గా సీపీఎం చరిత్రకు ఎక్కింది. గ్రామ స్థాయి లో ఉండే శాఖ నుండి జాతీయ స్థాయి వరకు ఒక క్రమ పద్ధతి లో క్రమశిక్షణ తో సీపీఎం మహాసభలు ప్రతి మూడేండ్ల కు ఒక సారి జరుగుతాయి. ఆ మూడేండ్ల కాలం లో జరిగిన కార్యక్రమాలు, బలాలు, బలహీనతలు గురించి మహాసభ లో విమర్శనాత్మకం గా చర్చిస్తారు. ప్రజాస్వామ్య పద్ధతి లో మూడేండ్ల కాల పరిమితి కి నూతన కమిటీ నీ ఎన్నుకుంటారు. సత్తుపల్లి లో జరగనున్న మహాసభలకు 600 మందికి పైగా ప్రతినిధులు, పరిశీలకులు హాజరవుతారని నున్నా నాగేశ్వరరావు చెప్పారు. సీపీఐ (ఎం) అంటేనే నిత్యం పోరాటాల పార్టీ అని తెలిపారు. భవిష్యత్తు ఉద్యమాలకు కార్యాచరణ రూపొందించుకునేందుకు ఈ మహాసభ వేదిక గా ఉంటుంది. మహాసభల ప్రారంభ సందర్భం గా ప్రదర్శన నిర్వహిస్తామని చెప్పారు. ఖమ్మం జిల్లాలో నిర్మాణ పరం గా అతి పెద్ద పార్టీ గా ఉన్న సీపీఎం 516 శాఖ మహాసభలు, 28 మండల, పట్టణ మహాసభలు, ఐదు డివిజన్ మహాసభలు నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

గడిచిన మూడేండ్ల లో 350 గ్రామాల్లో కూలి పోరాటాలు నిర్వహించామని నున్నా తెలిపారు. సీతారాను ప్రాజెక్టుల కోసం ప్రభుత్వం జరిపిన భూసేకరణ ద్వారా నిర్వాసితులకు తగిన పరిహారం ఇప్పించడంలో సీపీఐ (ఎం) కృషి ఎనలేనిదని చెప్పారు. జిల్లాలో 3.78 లక్షల మంది రైతులకు గాను 1.20 లక్షల మందికి మాత్రమే రుణమాఫీ చేయడం పై పోరాటాలు నిర్వహించామని తెలిపారు. 400 కేంద్రాల్లో సీతారాం ఏచూరి సంస్మరణ సభలు నిర్వహించామని తెలిపారు. ప్రజా పోరాటాల తో పాటు ప్రజలకు వైద్య సేవలు కూడా అందిస్తున్నట్లు నున్నా నాగేశ్వరరావు తెలిపారు. జిల్లాలో ఆరు చోట్ల సీపీఎం ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని అన్నారు. వీటి ద్వారా ప్రతినెల 4,000 మంది వైద్యం పొందుతున్నారని పేర్కొన్నారు. వీరికి రూ.100కే రూ.2వేలకు పైగా విలువ వేసే మందులను

పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. ఇప్పటికి రూ.20 లక్షల విలువ చేసే మందులను పంపిణీ చేశామన్నారు. వరదల్లో చిక్కుకున్న జనాన్ని తన పార్టీ కార్యకర్తలు రక్షించారని, వరద బాధితులకు భోజనాలు, తాగునీరు, దుస్తులు సమకూర్చినట్లు చెప్పారు. 7000 మందికి పాత దుస్తులు అందజేసినట్లు తెలిపారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రా శ్రీకాంత్, కళ్యాణం వెంకటేశ్వరరావు, బండి రమేష్, వై. విక్రమ్, ఎర్రా శ్రీనివాస రావు మహాసభ ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు.



## లగచర్ల రైతులపై అక్రమ కేసులపై కామారెడ్డి BRS పార్టీ అద్వర్యంలో నిరసన కార్యక్రమం

కామారెడ్డి వాయిస్ టుడే డిసెంబర్ 17: లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైలలో నిర్బంధించి రైతుల చేతులకు బేడీలు వేసినా కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ అమానవీయ అనచివేత విధానాల నిరసనకు రైతన్నల పై నమోదు చేసిన అక్రమ కేసులు ఎత్తివేయాలని వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు గారి పిలుపు మేరకు కామారెడ్డి మాజీ శాసనసభ్యులు గంప గోవర్ధన్, BRS పార్టీ కామారెడ్డి జిల్లా అద్యక్షులు యంకె ముజీబోద్దిన్ గార్ల ఆదేశాల మేరకు ఈరోజు కామారెడ్డి జిల్లా కేంద్రంలోని రైల్వే కమాన్ బ్రిడ్జి వద్ద గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించిన అనంతరం నిరసన తెలిపడం జరిగింది. ఇట్టి నిరసన కార్యక్రమంలో పట్టణ BRS పార్టీ అధ్యక్షులు జూకంటి ప్రభాకర్ రెడ్డి, BRS పార్టీ కామారెడ్డి నియోజకవర్గ అధికారి ప్రతినిధి గైని శ్రీనివాస్ గౌడ్ కౌన్సిలర్లు గెరిగంటి లక్ష్మినారాయణ, కృష్ణాజీరావు, యూత్ అధ్యక్షులు భానుప్రసాదు, జాగృతి జిల్లా అధ్యక్షులు అనంత రాములు సీనియర్ నాయకులు మల్లేష్ యాదవ్, లద్దురి కృష్ణ యాదవ్, సంగి మోహన్, వేంకటి, నిట్టు లింగరావు, రాజేందర్, షౌకత్, శ్రీనివాస్, నర్సింలు, నరేందర్, రాజు, శ్యాం, వడ్ల శ్రీనివాస్ మరియు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యూనిఫైడ్ జనరల్ నాలెడ్జ్‌లో అద్వైత్ కుమార్ ప్రతిభ



భద్రాచలం, డిసెంబర్ 17 (వాయిస్ టు డే ) భద్రాచలం కు చెందిన నకిరికంటి అద్వైత్ కుమార్ జాతీయ స్థాయిలో జనరల్ నాలెడ్జ్ లో చక్కని ప్రతిభ కనబరిచాడు. అద్వైత్ కుమార్ స్థానిక శ్రీ విద్య పాఠశాలలో ఇంగ్లీషు మీడియం నాలుగవ తరగతి చదువుతున్నాడు. అద్వైత్ కుమార్ ఇటీవల నిర్వహించిన యూనిఫైడ్ జనరల్ నాలెడ్జ్ పరీక్ష లో జాతీయ స్థాయి లో మూడవ స్థానం సాధించినట్లు స్కూల్ ప్రిన్సిపల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీ ల్లో శ్రీ విద్య (గ్రూప్) స్కూల్ మొత్తంగా 100 లోపు 8 ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. జాతీయ స్థాయిలో మూడవ స్థానం పొందినందుకు గాను బంగారు పతకం, ప్రశంసాపత్రం తో పాటు టాబ్లెట్ సైజ్ కంప్యూటర్ ను అద్వైత్ కు త్వరలో జరగనున్న అభినందన కార్యక్రమం లో నిర్వాహకులు అందించనున్నారు. అద్వైత్ కుమార్ ను స్కూలు యాజమాన్యం, ప్రిన్సిపల్, అధ్యాపకులు అభినందించారు. భవిష్యత్ లో మరిన్ని పోటీల్లో ప్రతిభ చాటుతూ తమ స్కూల్ కి రాష్ట్ర, జాతీయ స్థాయి లో గుర్తింపు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భం గా అద్వైత్ కుమార్ తల్లిదండ్రులు నకిరికంటి లక్ష్మి, ప్రసాద్, వెంకట్ కుమార్ తమ కుమారుని ప్రతిభ కు సంతోషం వ్యక్తం చేశారు.

## ఖానాపూర్‌ను రెవెన్యూ డివిజన్ చేయాలి

### సిద్దిపేట నుండి వచ్చే బస్సులను గోడిసిర్యాల మీదుగా మళ్లీంచండి

### ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యుడు వెడ్మ బొజ్జు పటేల్



నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి డిసెంబర్ 17 ఖానాపూర్ ను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యుడు వెడ్మ బొజ్జు పటేల్ కోరారు. మంగళవారం అసెంబ్లీలో మాట్లాడారు.మాజీ సీఎం కెసిఆర్ ఖానాపూర్ ను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేస్తామని అబద్దపు మాటలు చెప్పి అధికారాన్ని చేజికించుకున్నారని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఈ ప్రాంత ప్రజలను మోసం చేసిందన్నారు.గతంలో అనేక సార్లు ఖానాపూర్ ను రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని ఉద్యమాలు, ధర్నాలు రాస్తారోఖోలు నిర్వహించారని గుర్తు చేశారు. అసెంబ్లీ ఎన్నికలో ఖానాపూర్ ను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చామని, కచ్చితంగా ప్రభుత్వం ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకొని త్వరగా ఖానాపూర్ రెవెన్యూ డివిజన్ అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లకు విజ్ఞప్తి చేశారు.సిద్దిపేట నుండి దస్తురాబాద్ గోడిసిర్యాల మీదుగా బస్సులు మళ్లీంచాలి:కరీంనగర్ సిద్దిపేట ఆర్టీసీ డిపో నుండి దస్తురాబాద్ మండలం గోడిసిర్యాల మీదుగా బస్సులను మళ్లించాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యుడు వెడ్మ బొజ్జు పటేల్ కోరారు.పలు మార్లు వినతి పత్రం రాశామని సమస్య త్వరగా పరిష్కారం అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.బస్సులను మళ్లించడం ద్వారా అనేక మంది రవాణా కష్టాలు తిరుతాయని పేర్కొన్నారు.



జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు రైతులపై అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేసి నందుకు నిరసనగా కోరుట్ల బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చిన జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు. అలాగే రైతులపై కేసులు ఎత్తివేయాలని రైతులని వెంటనే విడుదల చేయాలని బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో మొట్టపల్లి, కోరుట్ల చైర్మన్, వైస్ చైర్మన్,ఎంపీపీ లు, జడ్పిటిసి ఎంపిటిసిలు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రికి నమ్మకంతో వచ్చే రోగులకు సక్రమంగా వైద్యం అందజేయాలి

### :- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి ఎంతో నమ్మకంతో వచ్చే రోగులకు వైద్యులు, సిబ్బంది అందుబాటులో వుంటూ మెరుగైన వైద్యం అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. మంగళవారం రోజు రామన్నపేట లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది యొక్క అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించి, ఎంతమంది సిబ్బంది ఉన్నారని,ఆబ్సెంట్ అయిన సిబ్బందిని గురించి ఆరా తీశారు. డాక్టర్ వి. ఆదిలక్ష్మి సంవత్సరము నుండి విధులకు హాజరు కాకపోవడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు, తొలగించడానికి ప్రతిపాదనలు పంపాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. 60% సిబ్బందికి లీవు మంజూరీ చేసిన సూపర్నెంట్ ను పై ఆగ్రహం వ్యక్తం చేశారు. సిబ్బంది అందరూ లీవ్ పై వెళ్తే హాస్పిటల్ కు వచ్చే రోగుల పరిస్థితి ఎవరు పట్టించుకుంటారని సూపర్నెంట్ ని ప్రశ్నించారు. ఎమర్జెన్సీ వార్డును పరిశీలించారు. అత్యవసర విభాగం సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలన్నారు. ఓ. పి రిజిస్టర్ను కూడా పరిశీలించారు.ఫార్మసీలో మందుల స్టాక్ గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ల్యాబ్ లో ఏ ఏ టెస్టులు నిర్వహిస్తున్నారని ఆరా తీశారు. ఆసుపత్రికి వచ్చిన రోగులకు టెస్టుల కోసం ప్రైవేటు ల్యాబ్ లకు పంపిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.వైద్య సదుపాయాల గురించి వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఎంతమంది పేషెంట్లు వస్తారని పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మందుల కొరత లేకుండా చూడాలని,అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలన్నారు. ఆసుపత్రిలో వైద్యులు,సిబ్బంది సమయపాలన పాటించాలని,లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆసుపత్రికి వచ్చిన పేషంట్లతో కలెక్టర్ మాట్లాడుతూ వారికి అందుతున్న వైద్యం గురించి పేషెంట్ లను అడిగి తెలుసుకున్నారు. పేషెంట్ లకు అందుబాటులో లేని చికిత్సలు పేషెంట్ లను హైదరాబాద్ కు రిఫర్ చేయాలన్నారు.హాస్పటల్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. రోగులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మెరుగైన సేవలు అందించాలని ఆసుపత్రి నిర్వహణ మెరుగ్గా ఉండాలన్నారు. హాస్పిటల్ డైట్ చార్ట్ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని కాంట్రాక్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.



## షెడ్డు నిర్మాణం ఏర్పాటు చేయాలి...

### కొత్తగా వచ్చిన అంబులెన్స్‌కు షెడ్డు నిర్మాణం ఏర్పాటు చేయాలని తహసిల్దార్ కి వినతి పత్రం

నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి డిసెంబర్ 17: నిర్మల్ జిల్లా కుబీర్ మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం మండలానికి 108 నూతన అంబులెన్స్‌ను ఏర్పాటు చేయడం జరిగింది కావున తొందర్లోనే అంబులెన్స్ ప్రారంభించేటట్టు చేయాలని అలాగే అంబులెన్స్ షెడ్ నిర్మాణ పనులను ఏర్పాటు చేయాలని మండలం లోని మండల నాయకులు ప్రజలు తాసిల్దార్ ని కోరారు. కుబీర్ మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ముంజం సోము వినీతి పత్రం సమర్పించారు. వారు సానుకూలంగా స్పందించి వెంటనే అంబులెన్స్ షెడ్ ఏర్పాటు చేయిస్తానని కోరడం జరిగింది. కార్యక్రమంలో. బి ఆర్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జుమడ నగేష్ ,వికాస్ తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పత్తి పంటను కొనుగోలు చేయాలి

### - యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారు పండించిన పత్తి పంటను కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. మంగళవారం రోజు వలిగొండ మండలంలోని నెమలి కాలువ గ్రామంలో గల వెంకటేశ్వర శ్రీ సాయి జిన్నింగ్ మిల్లును కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిసిఐ సెంటర్ లోనే అమ్ముకోవాలన్నారు. దళారులను నమ్మొద్దు అన్నారు. ట్యాబు ఎంట్రీ వివరాలను అడిగి తెలుసుకున్నారు. జన్నింగ్ మిల్లు సిసిఐ ద్వారా ప్రభుత్వ మద్దతు ధర ప్రకారం కొనుగోలు చేయాలన్నారు. రైతులందరూ 8 శాతం తేమ ఉండేలా చూడాలన్నారు. తేమ శాతం మిషన్ ద్వారా తేమ శాతాన్ని స్వయంగా కలెక్టర్ పరిశీలించారు. రైతులకు 48 గంటల్లోపు డబ్బులు చెల్లించాలన్నారు. రైతులు విత్తనాల ఎంపికలో సర్టిఫైడ్ విత్తనాలను మాత్రమే వ్యవసాయ అధికారుల సూచనల మేరకు కొనుగోలు చేయాలన్నారు. రైతులతో మాట్లాడి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## 30 కిలోల గంజాయి స్వాధీనం

సైదాబాద్: నూతన సంవత్సర వేడుకలకు గంజాయి సరఫరా చేసి, అధిక లాభాలు పొందాలని భావించిన ఓ ముఠాను మలక్‌పేట పోలీసులు పట్టుకున్నారు. పట్టుబడిన నిందితులందరూ పాత నేరస్థులు. రూ.15 లక్షల విలువ చేసే 30 కిలోల గంజాయి, ఒక కారు, ఒక ద్విచక్ర వాహనం, ఐదు ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. మలక్‌పేట ఠాణా ఆవరణలో మంగళవారం సౌత్-ఈస్ట్ జోన్ అడిషనల్ డీసీపీ తాడూరి స్వామి వివరాలు వెల్లడించారు. యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరుకు చెందిన ఇక్కిరి భాస్కర్ అలియాస్ బాచి (27), మోత్కురు పనకబండకు చెందిన వల్లందాసు వంశీ (25), మోత్కూర్ పొడిచేడుకు చెందిన జిట్టా కిరణ్ (22), మోత్కూరు గాడిబజార్ నివాసి బోయిని వంశీ (28), మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర వెంకంపల్లికి చెందిన ఆల భరత్ కుమార్‌రెడ్డి (32) గతంలో పోలీసులకు పట్టుబడి జనగామ జైలులో శిక్ష అనుభవించారు. ఆ సమయంలో స్నేహం పెరిగి ముఠాగా ఏర్పడ్డారు. గంజాయి రవాణా చేస్తున్నట్లు పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు మంగళవారం గడ్డిఅన్నారం కూడలి వద్ద వాహన తనిఖీ చేపట్టారు. నిందితులు ప్రయాణిస్తున్న కారును సోదా చేయగా.. గంజాయి లభ్యమైంది. నిందితులపై పలు ఠాణాల్లో కేసులు ఉన్నట్లు తెలిపారు.

## అవుటర్‌పై విభాగినిని ఢీకొని డీసీఎం డ్రైవర్ మృతి

శంషాబాద్: బాహ్యవలయ రహదారిపై ఓ డీసీఎం విభాగినిని, స్తంభాన్ని ఢీకొన్న ప్రమాదంలో డ్రైవర్ దుర్మరణం చెందాడు. ఈ సంఘటన శంషాబాద్ మండల పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది. శంషాబాద్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉమ్మడి నల్గొండ జిల్లా మిర్యాలగూడకు చెందిన చాంద్ పాషా(37) డీసీఎం డ్రైవర్. చిట్యాలలో బియ్యం బస్తాలను తన వాహనంలో లోడ్ చేసుకుని అవుటర్ మీదుగా హైదరాబాద్ బయల్దేరాడు. పెద్దగోల్కొండ జంక్షన్ సమీపంలోకి రాగానే వాహనం అదుపు తప్పి విభాగినిని, స్తంభాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో చాంద్ పాషా తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, పదేళ్ల లోపు ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## ఇసుక డంపులు స్వాధీనం



మద్దిరాల: మద్దిరాల మండలంలో ఇసుక, మట్టి అక్రమ తవ్వకాలపై మంగళవారం ప్రచురితమైన కథనానికి స్థానిక తహసీల్దార్ అమీన్‌సింగ్ స్పందించారు. మండలంలోని ముకుందాపురం శివారు పాలేరు వాగు సమీపంలోని సమ్మక్క, సారక్కల గద్దె, ముత్యాలమ్మ బండ సమీపంలో అక్రమంగా నిల్వచేసిన 60 ట్రాక్టర్ల ఇసుక డంపులను స్వాధీనం చేసుకున్నారు. వాటికి పంచనామ నిర్వహించి గ్రామ పంచాయతీ కార్యదర్శి బి.వెంకన్నకు అప్పగించారు. అనంతరం తహసీల్దారు మాట్లాడుతూ స్వాధీనం చేసుకొన్న ఇసుకను గ్రామస్థులు, ట్రాక్టర్ల యజమానులు తరలిస్తే క్రిమినల్ చర్యలతో పాటు ట్రాక్టర్లను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఎంఆర్ఐ వహీద్ పాల్గొన్నారు.

# ప్రభుత్వాస్పత్రుల్లోనే ప్రసవాలు జరిగేలా చూడండి

సూర్యాపేట కలెక్టరేట్: ప్రైవేటు ఆసుపత్రుల్లో ఎక్కువగా ఆపరేషన్లు జరుగుతున్నాయని, వాటిని నియంత్రించేందుకు వైద్యశాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో మంగళవారం వైద్య ఆరోగ్య శాఖపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో డీఎంహెచ్‌వో కోటాచలంతో కలిసి ఆయన మాట్లాడారు. జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ఎక్కువగా ప్రసవాలు జరిగేలా చూడాలని, అందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆదేశించారు. ఆరోగ్య మహిళా కార్యక్రమం ద్వారా మహిళలకు అన్ని రకాల వైద్య పరీక్షలు, సేవలు అందించాలని సూచించారు. కలెక్టరేట్‌లో మహిళా, శిశు వికలాంగుల వయో వృద్ధుల, ట్రాన్స్‌జెండర్ సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. కొత్త గ్రామ పంచాయతీల్లో అంగన్‌వాడీ కేంద్రం మంజూరుకు ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపారు. ప్రతి సూపర్‌వైజర్ 5 అంగన్‌వాడీ కేంద్రాలకు గ్రీన్ గార్డెన్ ఏర్పాటు చేసి అందులో మునగ, కరివేపాకు, పాలకూర, మెంతికూర, సొరకాయ చెట్లు ఉండేలా చూసుకోవాలన్నారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో చంద్రశేఖర్, డీడబ్ల్యూవో నర్సింహారావు, డీపీవోలు, డీసీపీవో, ఉమా మహేశ్వరీ, నాజియా, జయ మనోహరి, శ్రీశైలం, అనితారాణి, సతీష్, నాగరాజు పాల్గొన్నారు.

